ప్రజాశక్తి
శనివారం 14 డిసెంబర్ 2024 8 పేజీలు
ప్రకాశం బాపట్ల

వెలిగొండ ప్రాజెక్టును
పూర్తి చేసేదెప్పుడు.?

- జగన్ పాలనకు, చంద్రబాబు పాలన ఏ మాత్రం తేడా లేదు..
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు
- చీమకుర్తిలో పార్టీ జిల్లా మహాసభలు ప్రారంభం

బహిరంగ సభలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

చీమకుర్తిలో సిపిఎం నాయకులు, కార్యకర్తల ప్రదర్శన

ప్రజాశక్తి-చీమకుర్తి, ఒంగోలు బ్యూరో

వెలిగొండ ప్రాజెక్టు సంక్రాంతికి పూర్తవుతుందని గతంలో టిడిపి ప్రభుత్వం చెప్పేదని, జగన్ అధికారంలో ఉండగా ఉగాదికి పూర్తవుతుందని చెప్పేవారని, అసలు ఎప్పుడు పూర్తవుతుందో స్పష్టతే లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. గతంలో జగన్ పాలనకు, నేటి చంద్రబాబు పాలనకు ఏ మాత్రం తేడా లేదని తెలిపారు. సిపిఎం ప్రకాశం జిల్లా 14వ మహాసభల సందర్భంగా చీమకుర్తిలోని బూచేపల్లి కళ్యాణ మండపం ప్రాంగణం (కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్)లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. జమిలి ఎన్నికల వల్ల ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందన్నారు. జమిలి ఎన్నికలకు టిడిపి, వైసీపీలు మద్దతు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో వెలిగొండ ప్రాజెక్టు ▶ 2లో

సిపిఎం జెండాలు, ఎర్ర దుస్తులతో ర్యాలీలో పాల్గొన్న మహిళలు

హత్య కేసులో
ఆరుగురికి జీవితఖైదు

- రూ.వెయ్యి చొప్పున జరిమానా
- మార్కాపురం అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు తీర్పు

ప్రజాశక్తి-మార్కాపురం

హత్య కేసులో ఆరుగురు నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ మార్కాపురంలోని అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎం.శుభవాణి శుక్రవారం తీర్పునిచ్చారు. పెద్దదోర్నాల మండలం, బొమ్మలాపురం గ్రామానికి చెందిన ఒంగోలు ఎఫ్రేమ్(35) సోదరి కెలీటాను సుమారు 15 ఏళ్ల క్రితం పరిశపోగు దావీదు వివాహం చేసుకున్నారు. వివాహం చేసుకున్న నాలుగు నెలల క్రితం రైలు ప్రమాదంలో దావీదు మరణించాడు. దావీదు మరణాన్ని తెలుసుకున్న అతని సోదరులు పరిశపోగు కర్ణ, కరుణ కుమార్, పరిశపోగు జయరావు, పరిశపోగు ఆనందరావు, పరిశపోగు జాన్, పరిశపోగు నరేష్‌కుమార్, పరిశపోగు విల్సన్‌లు శోకంలో మునిగిపోయారు. దావీదు మరణానికి కారణం ఒంగోలు ఎఫ్రేమ్ అని అనుమానం పెంచుకున్నారు. 2015 సెప్టెంబర్ 6వ తేదీన మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఒంగోలు ఎఫ్రేమ్ కాలకృత్యాలు తీర్చుకోవడానికి గ్రామ శివార్లకు వెళ్లాడు. దావీదు సోదరులు ఎఫ్రేమ్ కాళ్ళు, చేతులు పట్టుకోగా మిగిలిన కొందరు రాళ్ళతో విచక్షణారహితంగా కొట్టారు. దాడిలో తీవ్రంగా గాయపడిన ఎఫ్రేమ్‌ను పెద్దదోర్నాల ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం మార్కాపురంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ నుంచి గుంటూరు వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ ఒంగోలు ఎఫ్రేమ్ చనిపోయాడు. ఈ ఘటనపై అప్పట్లో పెద్దదోర్నాల పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. అప్పటి యర్రగొండపాలెం సిఐ కె.రవికుమార్ అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. పైన ఉదహరించిన వారందరినీ నిందితులుగా గుర్తించారు. వారందరినీ అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. కేసు విచారణలో నేరం రుజువు కావడంతో ఆరుగురు నిందితులకు జీవితఖైదు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.వెయ్యి జరిమానా విధిస్తూ న్యాయమూర్తి శుభవాణి తీర్పు వెల్లడించారు. బాధితుల తరపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్.బాలునాయక్ వాదించారు.

నిరసన ర్యాలీలో పాల్గొన్న వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు

రైతులకు అండగా పోరాడతాం..

- ఎన్నికల హామీల అమలు ఎప్పుడు.?
- ఒంగోలులో వైసిపి నిరసన కార్యక్రమంలో వక్తలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రైతులకు ఇచ్చిన హామీల అమలులో కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందిందని, రైతులకు అండగా వైసిపి పోరాటాలు చేస్తుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. వైసిపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కూటమి ప్రభుత్వం రైతులను దగా చేయటాన్ని ఖండిస్తూ రైతుకు అండగా వైసిపి నిరసన కార్యక్రమం శుక్రవారం జరిగింది. తొలుత ఒంగోలు అంబేద్కర్ భవనం నుంచి కలెక్టరేట్ వద్దకు వైసిపి శ్రేణులు భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైసిపి ఒంగోలు పార్లమెంట్ ఇన్‌ఛార్జి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు అండగా వైసిపి కార్యక్రమం చేపట్టిందని, సమస్యలపై వినతిపత్రాలు తీసుకోవటానికి అధికారులు సిద్ధంగా లేరని అన్నారు. కూటమి ప్రభుత్వం నుంచి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఉన్నట్లు అర్థమవుతుందన్నారు. ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, లేకపోతే రైతులను కలుపుకొని వైసిపి పోరాటాలు చేస్తుందన్నారు. వైసిపి జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రైతులను కూటమి ప్రభుత్వం మోసం చేసిందని, అన్నదాత సుఖీభవ పేరిట ఇస్తామన్న రూ.20 వేలు నేటికీ ఇవ్వలేదన్నారు. గతంలో ఆర్‌బికెల ద్వారా ఎరువులు, విత్తనాలు అందించామని, రైతులను అన్ని విధాలా ఆదుకున్నామన్నారు. ఎన్నికల ముందుకు రైతులను వంచించి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వారి ఆశలపై నీళ్ళు చల్లిందన్నారు. యర్రగొండ పాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎన్నికల ముందుకు రైతులకు అమలు కాని హామీలు గుప్పించి ఆరు నెలలయినా వాటిని నెరవేర్చలేదన్నారు. నీటి సంఘాల ఎన్నికలను ఇంత రహస్యంగా నిర్వహించాల్సిన అవసరం ▶ 2లో

కలెక్టర్ తమీమ్‌అన్సారియాను అభినందిస్తున్న సిఎం చంద్రబాబు

శభాష్ అన్సారియా

- పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో ద్వితీయ స్థానం
- కలెక్టర్‌ను అభినందించిన సిఎం చంద్రబాబు, మంత్రి స్వామి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం జిల్లా విజన్ డాక్యుమెంట్ - 2047 కు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక ప్రశంస లభించింది. స్వర్ణాంధ్ర - 2047 విజన్ డాక్యుమెంటును రూపొందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఈ క్రమంలో జిల్లాల వారీగానూ విజన్ డాక్యుమెంట్లను కోరింది. ఈ నేపథ్యంలో అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో జరిగిన కలెక్టర్ల సదస్సు రెండో రోజున ప్రకాశంజిల్లాలో అభివృద్ధికి ఉన్న అవకాశాలు, రంగాలవారీగా దృష్టి సారించాల్సిన అంశాలు, వాటి సాధనకు చేపట్టాల్సిన చర్యలను ప్రస్తావిస్తూ కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రెండో స్థానంలో నిలిచింది. దీర్ఘ దష్టితో ఈ డాక్యుమెంటును సమగ్రంగా రూపొందించారంటూ కలెక్టర్ తమీమ్ అన్సారియాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి ప్రత్యేకంగా ప్రశంసించారు. జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తెచ్చేలా విజన్ డాక్యుమెంటును రూపొందించిన కలెక్టర్‌కు జేసీ ఆర్.గోపాలకష్ణ, డిఆర్ఒ బి. చినఓబులేసు అభినందనలు తెలియజేశారు.

వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసేదెప్పుడు.?

(మొదటిపేజీ తరువాయి)

ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉందని పేర్కొన్నారు. మూడు లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టి దానిలో రూ.350 కోట్లు వెలిగొండకు కేటాయించారన్నారు. ఇలా అయితే వెలిగొండ పూర్తి కావడానికి మరో పదేళ్ల పడుతుందన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వానికీ, ఈ ప్రభుత్వానికీ తేడా ఏమిటని జనం అడుగుతున్నారని అన్నారు. ఇసుక విషయంలో ఏమీ తేడా లేదన్నారు. ఉచితం అని చెప్పి అధికారపార్టీ నేతలు దందాలు చేస్తున్నారని పేర్కొన్నారు. మద్యం విషయంలోనూ నాణ్యమైన మద్యం ఇస్తామని చెప్పి బెల్టుషాపులతో ఊరూవాడల్లో మద్యం ఏరులై పారిస్తున్నారన్నారు. దీని వల్ల పేదల జీవితాలు నాశనమవుతున్నాయన్నారు. విద్యుత్ ఛార్జీల విషయంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బాదుడే బాదుడు అంటూ ప్రచారాలు చేసిన తెలుగుదేశం నేతలు ఇప్పుడు అధికారంలోకి రాగానే ట్రూఅప్, ఇంధన ఛార్జీలు, సర్‌ఛార్జీల పేరుతో వీరబాదుడుగా పేరు తెచ్చుకున్నారన్నారు. విశాఖ ఉక్కును కాపాడుకోవాలన్నారు. వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీలు కూడా లేకుండా పోయాయన్నారు. మోడీకి భయపడి చంద్రబాబు, జగన్ ఏం చేయమంటే అది చేసే పరిస్థితి వచ్చిందన్నారు. సమస్యలపై చర్చ రాకుండా ఉండేందుకు మతం ఎజెండాను తెరపైకి తెచ్చి అన్నీ పక్కదారి పట్టిస్తున్నారన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కారుసాల సుబ్బరావమ్మ మాట్లాడుతూ మద్యంతో మహిళల జీవితాల్లో వెలుగు లేకుండా చేస్తున్నారన్నారు. మహిళలపై వేధింపులు తగ్గలేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఇంకా అమలు కాలేదన్నారు. జిల్లాలో అనేక సమస్యలున్నాయన్నారు. వెనుకబడిన ప్రకాశం జిల్లాకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని కోరుతున్నా పట్టించుకోలేదన్నారు. విద్యుత్ వంటి భారాలు పెరిగాయన్నారు. సభకు సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ డి హనీఫ్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కె.ఉమామహేశ్వరరావు, పూనాటి ఆంజనేయులు, అంద్రా మాల్యాద్రి, రాష్ట్ర నాయకులు వై సిద్దయ్య, జాలా అంజయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్‌కె.మాబు, జివి.కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు, డి సోమయ్య, ఎం.రమేష్, ఎల్లంపల్లి ఆంజనేయులు, ఊసా వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.రమేష్, కాలం సుబ్బారావు, పూసపాటి వెంకట్రావు, జిల్లా నాయకులు పమిడి వెంకట్రావు, చీమకుర్తి మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు పాల్గొన్నారు.

నిరసన ర్యాలీలో పాల్గొన్న వైసిపి శ్రేణులు

రైతులకు అండగా పోరాడతాం..

(మొదటిపేజీ తరువాయి)

ఉందా.? అని ప్రశ్నించారు. నీటి సంఘాలలో ఓటర్లు ఎవరు, ఎన్ని ఓట్లు ఉన్నాయో చెప్పటం లేదన్నారు. వైసిపి రాష్ట్ర కార్యదర్శి జూపూడి ప్రభాకరరావు మాట్లాడుతూ రైతాంగ సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే వైసిపి ఆధ్వర్యంలో జనవరి లోపు మరో 2 ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతాంగాన్ని అన్యాయం చేసిందన్నారు. రైతాంగ సమస్యలు పరిష్కరించపోతే రైతులను సమీకరించి భవిష్యత్తులో ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైసిపి ఒంగోలు అసెంబ్లీ కోఆర్డినేటర్ చుండూరి రవిబాబు, కనిగిరి అసెంబ్లీ కోఆర్డినేటర్ దద్దాల నారాయణ, లిడ్‌క్యాప్ మాజీ ఛైర్మన్ కాకుమాను రాజశేఖర్, మాదిగ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ కొమ్మూరి కనకారావు, మారెడ్డి సుబ్రహ్మణేశ్వరరెడ్డి, ఒంగోలు నగర అధ్యక్షులు కఠారి శంకర్, వివిధ నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

BEFORE THE DISTRICT CONSUMER COMMISSIONER:ONGOLE

C.C.NO-39/2024

Between :

Desu Nageswara Rao ... Complanant

Rep.by its Legal Asst

Vs

S.V.N.S.Chits India (P) Ltd.,Ongole ... Opposite Party

To,

M/s.S.V.N.S.Chits India (P) Ltd., Ongole, Rep.by its managing Director, 1st Floor, Shop No.3, Gupta's Mid Town,old Guntur Road, Ongole Post & Mdl.,Prakasam Dist,

Please take notice that since you are evading to take summons sent through court in the above complaint the Honorable District Consumer Commission has ordered Publication of the notice through Publication. The above call stands posted to 23-12-2024 for your appearance either personally or through an advocate by 10.00 a.m failing which you will be set ex-party and matter will be proceeded further.

Hearing Date : 23-12-2024

SK. JAKEER HUSSAIN,
V.RAMA MURTHY,
Advocates for Complainant, Ongole.

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No:65/2023

IN

O.S.No: 149/2020

తిరువీధి రంగనాయకమ్మ ..... డి.హెచ్.ఆర్

Vs

నాగబోయిన నాగభూషణం ..... జె.డి.ఆర్

To

నాగబోయిన నాగభూషణం, తండ్రి సుబ్బారావు
R/o మేదరమెట్ల (గ్రామం) కొరిశపాడు (మండలం)
బాపట్ల(జిల్లా.)

పై నంబరు ఈపిని డి.హెచ్.ఆర్ బాకీ వసూలు నిమిత్తం ఈపి షెడ్యూలు దాఖలా ఆస్తిపై జప్తు విధించి షెడ్యూల్ ఆస్తిని వేలం ద్వారా విక్రయించి తద్వారా బాకీ వసూలు నిమిత్తం దాఖలాచేసి మీకు ఎన్నిసార్లు జప్తు నోటీసులు పంపిన ను తీసుకొనక కాలయాపన చేయుచున్నారని శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వులతో మీరు తేది 09-01-2025న ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపు పై కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకునేది. లేనిచో ఈపిని మీ పరోక్షంగా తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో //

మోతుకూరి సుభాష్ బాబు
మురకొండ చంద్రశేఖర్
అడ్వకేట్స్, అద్దంకి

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E. P. No:64/2023

IN

O.S.No: 148/2020

తిరువీధి రంగనాయకమ్మ ..... డి.హెచ్.ఆర్

Vs

నాగబోయిన నాగభూషణం ..... జె.డి.ఆర్

To

నాగబోయిన నాగభూషణం తండ్రి సుబ్బారావు
R/o మేదరమెట్ల (గ్రామం),కొరిశపాడు (మండలం)
బాపట్ల(జిల్లా.)

పై నంబరు ఈపి ని డి.హెచ్.ఆర్ బాకీ వసూలు నిమిత్తం ఈపి షెడ్యూలు దాఖలా ఆస్తిపై జప్తు విధించి షెడ్యూల్ ఆస్తిని వేలం ద్వారా విక్రయించి తద్వారా బాకీ వసూలు నిమిత్తం దాఖలాచేసి మీకు ఎన్నిసార్లు జప్తు నోటీసులు పంపిన ను తీసుకొనక కాలయాపన చేయుచున్నారని శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వులతో మీరు తేది 09-01-2025న ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపు పై కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకునేది. లేనిచో ఈపిని మీ పరోక్షంగా తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో //

మోతుకూరి సుభాష్ బాబు
మురకొండ చంద్రశేఖర్
అడ్వకేట్స్, అద్దంకి

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No:126/1987

O.S.No: 356/1983

బండారు సుబ్బులు (Died) వగైరా
...పిటిషనర్స్/ వాదులు

Vs

తన్నీరు అంకమ్మ (Died) వగైరా
....రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

To

1.తన్నీరు వీరాంజనేయులు తండ్రి అంకమ్మ **R18**
2.తన్నీరు రవి తండ్రి అంకమ్మ **R19**
3.తన్నీరు ధన మూర్తి తండ్రి అంకమ్మ **R20**
4.గుంజి కుమారి D/o అంకమ్మ **R21**
5.గుంజి వెంకాయమ్మ D/o అంకమ్మ **R22**
6.తన్నీరు వెంకాయమ్మ భర్త వెంకటేశ్వర్లు **R23**
7.తన్నీరు కొండలు తండ్రి వెంకటేశ్వర్లు **R24**
8.తన్నీరు చందర్రావు తండ్రి వెంకటేశ్వర్లు **R25**
9.తన్నీరు శ్రీను తండ్రి వెంకటేశ్వర్లు **R26**
10.తన్నీరు పేతురు తండ్రి వెంకటేశ్వర్లు **R27**
11.గుంజి రమణ D/o తన్నీరు వెంకటేశ్వర్లు **R28**
12.తన్నీరు వెంకాయమ్మ N/o తిరుపతయ్య **R29**
13.తన్నీరు వెంకటేశ్వర్లు తండ్రి తిరుపతయ్య **R30**
14.తన్నీరు రవి తండ్రి తిరుపతయ్య **R31**
15.గుంజి రమణమ్మ D/o తన్నీరు తిరుపతయ్య **R32**
16.గుంజి రామాంజమ్మ D/o తన్నీరు తిరుపతయ్య **R33**
17.తమ్మిశెట్టి శేషమ్మ భర్త కోటి స్వామి **R34**
18.తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు తండ్రి కోటి స్వామి **R35**
19.తమ్మిశెట్టి శ్రీను తండ్రి కోటి స్వామి **R36**
20.తమ్మిశెట్టి భూలక్ష్మి భర్త అంకమ్మ **R37**
21.తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు తండ్రి అంకమ్మ **R38**
22.తమ్మిశెట్టి వెంకయ్యమ్మ భర్త కొండలు **R39**
23.తమ్మిశెట్టి శివ నాగ బ్రహ్మం తండ్రి కొండలు **R40**
24.తన్నీరు మూర్తిమ్మ భర్త వెంకన్న **R41**
25.తన్నీరు పెద్దిరాజు తండ్రి వెంకన్న**R42**
26.తన్నీరు రమణ D/o వెంకమ్మ**R43**
27.తన్నీరు ఆదిమ్మ D/o వెంకన్న**R44**
28.తన్నీరు ప్రభావతి D/o వెంకన్న **R45**
29.బత్తుల భాస్కరరావు తండ్రి ఆంజనేయులు **R46**
30.బత్తుల నాగమహాలక్ష్మి D/o ఆంజనేయులు **R47**

రెస్పాండెంట్స్ 18 నుండి 47 వరకు R/o మక్కెన వారి పాలెం (గ్రామం) సంతమాగులూరు (మండలం) బాపట్ల (జిల్లా)

పై నంబరు దావాలో శ్రీ కోర్టు వారు ఈ పేపర్ ప్రకటన ద్వారా మీకు ఇటీషనర్స్ నోటీసులు జారీ అగునట్లు ఉత్తర్వులు జారీ చేసి యున్నందున, మీకు ఏమైనా అభ్యంతరములో ఉన్న యెడల తేది 23-12-2024 ఉదయం 10.30 గం.లకు, మీరు గానీ, మీ తరపు వకీలు గానీ హాజరై తెలుపుకొన వలయును. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించ బడునని తెలుసుకునేది.

వాయిదా తేది : 23-12-2024

అద్దంకి: ఇట్లు

12-12-2024 అడుసుమల్లి నాగార్జునరావు
బడుగు రూపేష్,
న్యాయవాదులు, అద్దంకి

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S No: 44/2016

బత్తుల పద్మావతి (Died) మరియు ఇతరులు
..... వాదులు

మరియు

రాయుడు బాపయ్య మరియు ఇతరులు
.... ప్రతివాదులు

నోటీసు

To

7వ ప్రతివాది :

పోపూరి జయమ్మ భర్త ఆంజనేయులు, గంగపాలెం (గ్రామం,) బల్లికురవ (మండలం) బాపట్ల (జిల్లా)

పై నంబరు దావాలో శ్రీ కోర్టు వారు మీకు దావా నోటీసు జారీ చేసియున్నారు. కావున ఈ దావా గురించి నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల మీరు స్వయముగా గాని, అడ్వకేట్ ద్వారా గాని తేది 10-01-2025న ఉదయం గం.10.30 ని.లకు కోర్టు వారి ఎదుట హాజరై నీ యొక్క ఆక్షేపణలు తెలియ జేయవలసినది. లేనియెడల సదరు విషయమై నీపరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియజేయడమైది.

వాయిదా తేది : 10-01-2025

// శ్రీ కోర్టు వారి అనుమతితో //

అద్దంకి **జె.రామచంద్రరావు**
తేది : 13-12-2024 **B.Com,. B.L**
వాదులు తరఫు, అడ్వకేట్
అద్దంకి

ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, అద్దంకి

O.S. No: 70/2021

Between :

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, కోలలపూడి బ్రాంచ్, మార్టూరు మండలం రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్ ....వాది

Vs

గాలి నాగార్జున అండ్ 6 గురు ఇతరులు
...... ప్రతివాదులు

To

గాలి నాగార్జున (1వ ప్రతివాది)
S/o రామయ్య, కోలలపూడి (గ్రామం)
మార్టూరు (మండలం), బాపట్ల (జిల్లా)
అద్దంకి డి.ఎం.సి

పై నంబరు దావాలో పై కోర్టు వారు మీకు ఎన్నిసార్లు బావా సమన్లు పంపినను తీసుకోకుండా ఇబ్బంది కలుగజేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు ఈ దావా సమన్లు జారీ అగునట్లుగా పై కోర్టు వారు ఉత్తర్వులు దయచేసినారు. మీకేమైనా అభ్యంతరములు ఉన్న యెడల తేది 27-01-2025 న ఉదయం 10.30 గంటలకు పై కోర్టు నందు మీరు గానీ, మీ తరపు వకీలు గానీ హాజరై తెలుపు కునేది. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని తెలుసుకునేది.

వాయిదా తేది : 27-01-2025

అద్దంకి **ఇట్లు**
తేది: 13-12-2024 **నాదెండ్ల హరిబాబు**
వాది తరుపు న్యాయవాది, అద్దంకి

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E. P. No:63/2023

IN

O.S.No: 147/2020

తిరువీధి రంగనాయకమ్మ ..... డి.హెచ్.ఆర్

Vs

నాగబోయిన నాగభూషణం ..... జె.డి.ఆర్

To

నాగబోయిన నాగభూషణం తండ్రి సుబ్బారావు
R/o మేదరమెట్ల (గ్రామం) కొరిశపాడు
(మండలం), బాపట్ల(జిల్లా.)

పై నంబరు ఈపిని డి.హెచ్.ఆర్ బాకీ వసూలు నిమిత్తం ఈపి షెడ్యూలు దాఖలా ఆస్తిపై జప్తు విధించి షెడ్యూల్ ఆస్తిని వేలం ద్వారా విక్రయించి తద్వారా బాకీ వసూలు నిమిత్తం దాఖలాచేసి మీకు ఎన్నిసార్లు జప్తు నోటీసులు పంపిన ను తీసుకొనక కాలయాపన చేయుచున్నారని శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వులతో మీరు తేది 09-01-2025న ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపు పై కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకునేది. లేనిచో ఈపిని మీ పరోక్షంగా తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో //

మోతుకూరి సుభాష్ బాబు
మురకొండ చంద్రశేఖర్
అడ్వకేట్స్, అద్దంకి

మహారాజ శ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No.14 / 2024

O.S. No. 111/2020

మన్నం వెంకట నారాయణ ...పిటిషనర్ / వాది

వర్సెస్

మన్నం రామయ్య మరియు తదితరులు
... రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

To,

R24. పరకాల నాగేంద్ర భరద్వాజ్,
తండ్రి వెంకటేశ్వర్లు,
R/o. D.No. 5-1236, పుట్ట బజార్,
దర్శి గ్రామం,దర్శి మండలం, ప్రకాశం జిల్లా.
(రెస్పాండెంట్ నెం.24)

పై నెంబర్ దావా లోని I.A.No: 14 / 2024 లో తేది: 18-12-2024 న మీ నోటీసు కొరకు వాయిదా అయి ఉన్నది. కావున పై నెంబర్ దావా యందు మీకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యెడల తే :18-12-2024దిన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, లేక లాయర్ గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనిచొ మీ పరోక్షమును తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

తేది : 13-12-2024.
వాయిదా తేది: 18-12-2024.

ఇట్లు.

వరికూటి నాగరాజు, B.Com., B.L.
గజ్జా అనిల్ బాబు, B.Sc., LL.B.
ఉప్పు శ్రీ హర్ష చక్రవర్తి, B.A., LL.B.,
వాది /పిటిషనర్ తరుపు అడ్వకేట్స్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ నెంబర్. **89855 63337**
94401 40498.

IN THE COURT OF THE VIth ADDL. DISTRICT & SESSIONS JUDGE AT KAKINADA (MACT)

M.V.O.P. No. 12 / 2022

Between:

Appikatla Sandhya Bhargavi and another
...Petitioners

and

Kaliboyina Ramakrishna and others
..Respondents

To: Respondents:

R4: Appikatla Sravanthi, W/o. (late) Manohar Prasad, aged 30 years, R/o. Sujatha Nagar, 10th Lane, Ongole, Ongole Dist.

R5: Appikatla Hitasri, D/o. (late) Manohar Prasad, aged 6 years, R/o. Sujatha Nagar, 10th Lane, Ongole, Ongole Dist.

పై నెంబరు పిటిషన్‌లో 4వ మరియు 5వ పిటిషనర్స్ అయిన మీకు శ్రీ కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించినను తీసుకొనక ఉద్దేశ పూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు మీ హాజరు నిమిత్తం **27-01-2025** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై శ్రీ కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

K.YEDUKONDALU
M.MOHAN KUMAR
Advocates
Kakinada, Cell: 9492816957

ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత

ప్రజాశక్తి-పుల్లలచెరువు

పుల్లలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత వేధిస్తోంది. ఈ పాఠశాలలో 483 మంది విద్యార్థులు చదువుతున్నారు. వారికి విద్యాబుద్ధులు నేర్పటానికి ప్రస్తుతం ఏడుగురు ఉపాధ్యాయులు ఉన్నారు. ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ చేయాలని పలువురు మార్కాపురం డివిజన్ విద్యాశాఖ కార్యాలయానికి, జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి పోస్టుల ద్వారా వినతిపత్రాలు పంపారు. పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్చుకోవాలనే ఆలోచన ఉన్నప్పటికీ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఇబ్బందిగా మారుతోంది. ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాలు మాత్రం ఇబ్బడి ముబ్బడిగా ఫీజులు వసూలు చేస్తుండడంతో అక్కడ కూడా విద్యార్థులు చేరలేకపోతున్నారు. చేసేదిలేక కొందరు చిన్నారులు.. తల్లిదండ్రులు రైతు కూలీ పనులకు వెళ్తుంటే వారికి తోడుగా

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

చిన్న వయసులోనే పొలంబాట పడుతున్నారు. ప్రైవేట్ స్కూళ్లలో చదువుకుందామన్న చిన్నారుల ఆశకు వారి ఆర్థిక స్థోమత సరిపోవటం లేదు. దీంతో అనివార్యంగా కొందరు చిన్నారులు చదువుకు దూరం అవుతున్నారు. దీంతో ఈ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది. 2023-24 విద్యా సంవత్సరంలో 545 మంది ఉన్న విద్యార్థుల సంఖ్య 2024-25 సంవత్సరానికి 478 మందికి తగ్గిపోయింది.

ఉపాధ్యాయుల ఖాళీలు ఇలా..

పుల్లలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు ఖాళీలు వివరాలు.. సోషల్ 2, పిఎస్ 1, బిఎస్ 1, తెలుగు 2, హిందీ 1, ఎంఎస్ 2 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మండలంలోని మొత్తం పాఠశాలలు 62. నాలుగు జిల్లా పరిషత్ పాఠశాలలు, మూడు ఆశ్రమ పాఠశాలలు ఉన్నాయి. ప్రాథమిక పాఠశాలలు 51, ఎయిడెడ్ స్కూల్ ఒకటి చొప్పున ఉన్నాయి. మండలం మొత్తం 70 మంది ఉపాధ్యాయులకు గాను, 27 మంది ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారు. మండలం మొత్తం మీద 43 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు పాఠశాలలకు రాజకీయ రంగు వాడకుండా విద్యార్థుల జీవితాల కోసం అందరూ కలిసి ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఉపాధ్యాయుల కొరతతో ఇబ్బందులు

బడిపాటి దేవదానం, పుల్లలచెరువు

పుల్లలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉన్నందున పిల్లలు చదువులకు దూరం అవుతున్నారు. ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలి.

చదువుకు దూరమవుతున్న విద్యార్థులు, బాణావత్ నారాయణ నాయక్, పుల్లలచెరువు తండా

పేద విద్యార్థులు చదువుకునేందుకు ప్రభుత్వం విద్యాలయాలు నిర్మించినా ఉపాధ్యాయుల కొరత కారణంగా విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారు. ప్రభుత్వం కలుగజేసుకొని పుల్లలచెరువు మండల వ్యాప్తంగా ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలి.

ఉపాధ్యాయులను నియమించాలి

వై శ్రీనివాసరెడ్డి, ప్రధానోపాధ్యాయులు, పుల్లలచెరువు

పుల్లలచెరువు జిల్లా పరిషత్ పాఠశాలలో 478 మంది విద్యార్థులు ఉండగా ఏడుగురు ఉపాధ్యాయులం పనిచేస్తున్నాం. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు కూడా ఉండాలి. విద్యాశాఖ అధికారులు గమనించి ఉపాధ్యాయులను నియమిస్తే బాగుంటుంది.

మిరప కోతలు.. తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ప్రజాశక్తి-అద్దంకి

తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన వాణిజ్య పంటల్లో మిరప ఒకటి. మిరప సాగుపై తెలుగు రాష్ట్రాల రైతులు ఎక్కువ ఆసక్తి చూపిస్తుంటారు. ప్రపంచంలోనే మిరప సాగులో మనదేశం మొదటి స్థానంలో ఉంది. వర్షాధారంగా సాగుచేసే రైతులు ఎండుమిర్చి కోసం నీటి వసతి ఉన్నచోట్ల ఆరుతడి పంటగా పచ్చిమిరపను కూడా సాగుచేస్తున్నారు. మిరపలో కాయకోత దశ అనేది అత్యంత కీలకం. కాయ నాణ్యతపైనే మార్కెట్ ధర ఆధారపడి ఉంటుంది. ఏమాత్రం అశ్రద్ధ చేసినా, తాలుకాయ ఎక్కువ వచ్చి, రైతు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంటుంది. మిరపను జూన్ నుంచి అక్టోబరు వరకు ఖరీఫ్, రబీ కాలాల్లో విత్తారు. వర్షాధారపు పంటగా ఖరీఫ్‌లో ఎక్కువగా సాగుచేస్తారు. ప్రస్తుతం ముందుగా విత్తిన పైర్లలో కాయలు పక్వదశకు చేరుకోవటంతో రైతులు కాయకోతలు జరుపుతున్నారు. సాధారణంగా మిరపతోటల్లో కాయకోతలు దఫదఫాలుగా చేయాల్సి ఉంటుంది. మొక్కల్లో, పై కొమ్మలు పూతమీద ఉండగానే కింది కొమ్మల్లో కాయ పక్వ దశకు చేరుకుంటాయి. తయారైన కాయలను దఫదఫాలుగా కోసివేస్తే దిగుబడి పెరిగే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో నాణ్యమైన దిగుబడి పొందేందుకు, కాయకోత సమయంలో, ఆరబెట్టేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి ఇప్పుడు తెలుసుకుందాం

కోతకు ముందు జాగ్రత్తలు..

మిరప పంట కోతకు కనీసం 15 నుంచి 20 రోజుల ముందు నుంచి ఎటువంటి పురుగు మందులు, రసాయనాలను పిచికారీ చేయకూడదు. అలాగే కోతకు ముందు పంటకు నీటి తడులు ఇవ్వరాదు.

కోత సమయంలో జాగ్రత్తలు

మిరపకాయల్ని మొక్క మీదే ఎక్కువగా పండనిస్తే కాయలు ముడతలు పడి సూర్యకాంతి ఎక్కువగా పడటం వల్ల రంగు తగ్గి నాణ్యత కోల్పోతాయి. మొక్క మీద పక్వానికి వచ్చి రంగు వచ్చిన కాయలను వాతావరణం వేడిగా ఉన్నపుడు మాత్రమే కోయాలి.

తెగుళ్లు ఆశిస్తే వేరు చేయాలి

సాధ్యమైనంత వరకు తెగుళ్ళు, పురుగులు ఆశించిన కాయలను కోత సమయంలో వేరుచేయాలి. వర్షాధారంగా సాగు చేసే మిరపపంటలో 3-4 కోతలు, నీటి తడి ఆధారంగా సాగుచేసే మిరప పంటలో 6 నుంచి 8 సార్లు కోతలు కోయడం మంచిది.

కోత అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలు

పంట నుంచి కోసిన కాయలను కుప్పగా పోసి టార్పాలిన్‌తో ఒక రోజంతా కప్పి ఉంచాలి. ఇలా చేస్తే కాయలు అన్నీ ఒకేలా పండుతాయి. కాయలను కుప్పగా పోసి గ్రేడింగ్ చేయాలి. తెగులు సోకిన కాయలను, బూజువచ్చిన కాయలను గ్రేడింగ్ ద్వారా వేరుచేసి విడిగా ఆరబెట్టాలి. లేకపోతే మిగతా కాయలకు కూడా బూజు తెగులు వ్యాపించి తాలుకాయలుగా మారే ప్రమాదం ఉంది. కోత అనంతరం కాయలను పాలిథీన్ పట్టాలపై లేదా శుభ్రం చేసిన కాంక్రీటు కల్లాల మీద ఆరబెట్టాలి. ఎట్టి పరిస్థితుల్లో ఇసుక లేదా పేడ అలికిన కల్లాలపై ఆరబెట్టకూడదు. రాత్రివేళ మంచు ఎక్కువగా పడుతోంది. అందుకే రాత్రిపూట కాయలను పట్టాలతో కప్పి ఉదయం ఎండరాగానే తీసివేయాలి. ఎండబెట్టే సమయంలో మిరపకాయలను పలుచగా పోసి రోజూ తిరిగతిప్పుతూ ఉండాలి.

ఎందుకంటే కాయలు బాగా ఎండకపోతే రంగును, మెరుపును కోల్పోయే అవకాశం ఉంది. ఒకవేళ కాయలో తేమ ఎక్కువగా ఉంటే శిలీంధ్రాలు చేరి నాణ్యత చెడిపోయే అవకాశం ఉంది. అందుకే కాయల్లో తేమ 10 నుంచి 11 శాతం వరకు వచ్చేలా ఎండబెట్టాలి. ఈ జాగ్రత్తలు తీసుకుంటే మార్కెట్లో మిరపకు మంచి ధర లభించే అవకాశం ఉంది.

బెల్లం ఊటను ధ్వంసం చేస్తున్న ఎక్సైజ్ సిబ్బంది

బెల్లం ఊట ధ్వంసం

ప్రజాశక్తి-పుల్లలచెరువు

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు యర్రగొండపాలెం ఎక్సైజ్ సిఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో మండలం లోని నాటుసారా బట్టీలపై శుక్రవారం దాడులు నిర్వహించారు. ఈ దాడులలో మండలంలోని పెద్ద పిఆర్‌సి తండా సమీపంలోని అటవీ ప్రాంతంలో నాటుసారా తయారీకి ఉపయోగించే 400 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. నాటుసారా తయారు చేసినా, అమ్మినా, మద్యం అమ్మినా, బెల్ట్ షాప్ నిర్వహించినా వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని సిఐ శ్రీనివాసులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్ట్

ప్రజాశక్తి-కంభం రూరల్

మార్కాపురం డివిజన్ పరిధిలో దొంగతనాలకు పాల్పడుతున్న ఓ దొంగను కంభం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పట్టుపడ్డ దొంగ నుంచి రూ.5 లక్షల విలువచేసే బంగారం, వెండి స్వాధీనం చేసుకున్నట్లు మార్కాపురం డీఎస్పీ నాగరాజు శుక్రవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. భూపతిపల్లికి చెందిన ఈశ్వర్‌రెడ్డి తర్లు పాడులో ఒకచోట, కంభంలో రెండుచోట్ల దొంగతనాలు చేసినట్లుగా డీఎస్పీ తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో సీఐ మల్లికార్జున్, ఎస్ఐ నరసింహారావు ఉన్నారు.

నేడు నీటి సంఘాల ఎన్నికలు

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

గిద్దలూరు మండలంలో శనివారం 13 నీటి సంఘాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు గిద్దలూరు మండల తహశీల్దార్ ఎం ఆంజనేయరెడ్డి కావాల్సిన అన్ని ఏర్పాట్లూ పూర్తి చేశారు. 13 గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో నీటి సంఘాల ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ఎన్నికల్లో 2,517 మంది ఓటర్లు పాల్గొననున్నట్లు తహశీల్దార్ తెలిపారు.

తహశీల్దారుకు అర్జీ ఇస్తున్న రైతులు

భూమి శిస్తు, నీటి పన్ను రశీదులు ఇవ్వండి

ప్రజాశక్తి-బేస్తవారిపేట

కొత్తపేట, కాజీపురం, మదన పుల్లలచెరువు గ్రామాల పరిధిలోని ఓసూరమ్మ చెరువు సాగునీటి ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చిందని, ఈ సాగునీటి ఎన్నికల్లో తాము పోటీ చేసేందుకు నామినేషన్లు దాఖలుకు అవసరమైన భూమి శిస్తు, తాగునీటి పన్ను చెల్లించిన వారికి నో డ్యూస్ సర్టిఫికెట్ మంజూరు చేయాలని పలువురు రైతులు కోరారు. ఈ మేరకు ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి ఆధ్వర్యంలో కాజీపురం, కొత్తపేట, పుల్లలచెరువు గ్రామాలకు చెందిన పి హనుమంతరెడ్డి, ఎస్ ఈశ్వర్‌రెడ్డి, ఈ శివశంకర్‌రెడ్డి, వి రాజు, సుబ్బారెడ్డి తదితరులు శుక్రవారం తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు.

నేడు జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి-బాపట్ల

గుంటూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మండల న్యాయ సేవా కమిటీ సౌజన్యంతో బాపట్లలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు గుంటూరు-2 కోర్టు జిల్లా జడ్జి వై.నాగరాజా, బాపట్ల మండల లీగల్ సేవా కమిటీ శుక్రవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. లోక్ అదాలత్‌లో అన్ని రకాల సివిల్ , భరణం, గృహహింస , మోటార్ ప్రమాదం రెవెన్యూ, బ్యాంకు , చెక్ బౌన్స్ కేసులతోపాటు రాజీ పడదగిన క్రిమినల్ కేసులు రాజీ చేసుకోవచ్చునని తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ చేసుకోవాలని ఆయన తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్లలోని 132 కెవి ఉప కేంద్రంలోమరమ్మతులు దృష్ట్యా శనివారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ సబ్ డివిజన్ డిఇ టి. శ్రీనివాసరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బాపట్ల పట్టణం, కర్లపాలెం మండలంలో పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన తెలిపారు. **కొల్లూరు :** విద్యుత్తు లైన్లు మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ సుగ్గవలంక పీడర్ పరిధిలోని చిలుమూరు లంక , సుగ్గవ లంక అన్నవరపు లంక , కనిగిరిలంక ,కొత్తూరు లంక గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

పర్చూరు : పర్చూరు విద్యుత్‌సబ్ స్టేషన్‌లో మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్న ఒంటిగంట వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఇ రమేష్ నాయక్ తెలిపారు. పర్చూరు, ఉప్పుటూరు, వీరన్నపాలెం, నాగులపాలెం, నూతలపాడు, యర్రం వారి పాలెం, చెన్నంబోట్ల వారి పాలెం, అన్నబోట్ల వారి పాలెం, గర్నెపూడి, పెద్దివారిపాలెం, కొల్లావారి పాలెం గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వినియోగ దారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-అద్దంకి

మండల పరిధిలోని సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో హనుమత్ వ్రతం శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా హనుమాన్ మండలదీక్ష స్వీకరించిన ఆంజనేయస్వామి భక్తులు 500 మంది ఇరుముడితో వచ్చి దీక్షా విరమణ చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి తిమ్మానాయుడు, హనుమత్ వ్రతం ఉభయదాత ధూళిపాళ్ల రామగోవింద కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రైతులను ముంచిన కూటమి ప్రభుత్వం

- నేటికీ అందని పెట్టుబడి సాయం
- ఆచూకీలేని అన్నదాత సుఖీభవ
- ఆర్‌బికె వ్యవస్థ నిర్వీర్యం
- మాజీ మంత్రి మేరుగ నాగార్జున

ర్యాలీ నిర్వహిస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి-బాపట్ల

కూటమి ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిదని వైసిపి బాపట్ల జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి మేరుగు నాగార్జున విమర్శించారు. రైతుల సమస్యలపై వైసిపి నాయకులు కదం తొక్కారు. రైతుల ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. అన్నదాతలకి పెట్టుబడి సాయం అందజేయాలని, కర్షకుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జేసీ ప్రఖర్ జైన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మేరుగ నాగార్జున మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఏడాదికి రూ.20వేలు పెట్టుబడి సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఇంత వరకూ ఆ హామీ నెరవేరలేదన్నారు. అన్నదాత సుఖీభవ ఆచూకీ లేకుండా పోయిందన్నారు. కూటమి పాలనలో రైతుల కష్టం దళారుల పాలవుతున్నారు. రైతులకు కన్నీరే మిగులుతుందన్నారు. ధాన్యానికి కనీస మద్దతు ధర 75 కేజీల బస్తా ధర రూ. 1725 కాగా బాబు పాలనలో రూ. 1300 మించి గిట్టుబాటు కావడం లేదన్నారు. దీంతో బస్తాకు రూ.400 మేర రైతులు నష్టపోతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో దళారీలు సిండికేట్‌గా మారి రైతులను దోచుకుంటున్నారన్నారు. కూటమి ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందన్నారు. దీంతో దిక్కుతోచక స్థితిలో రైతులు అయినకాడికి ధాన్యాన్ని అమ్ముకుంటున్నారన్నారు. అకాల వర్షాలకు నీట మునిగిన, రంగు మారిన ధాన్యం కొనుగోలుకు అనేక ఆంక్షలు విధించడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నట్లు తెలిపారు.

కూటమిపాలనలో నిర్వీర్యమైన ఆర్‌బికె వ్యవస్థ

కూటమి పాలనలో ఆర్‌బికె వ్యవస్థ నిర్వీర్యమైన దని మాజీ మంత్రి నాగార్జున తెలిపారు. రైతుల వద్దకే నేరుగా ప్రభుత్వ సేవలను అందిస్తున్న గొప్ప వ్యవస్థ ఆర్‌బికెను చంద్రబాబు ప్రభుత్వం ఆచూకీ లేకుండా చేసిందన్నారు. రైతు సమస్యలు పట్టించుకోకపోతే పోరుబాట తప్పదని నాగార్జున హెచ్చరించారు. తొలుత పట్టణంలో అంబేద్కర్ విగ్రహం నుంచి కలెక్టరేట్ వరకూ వైసిపి నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి బాపట్ల నియోజక వర్గ ఇన్‌ఛార్జి కోనా రఘుపతి , వైసిపి అద్దంకి నియోజకవర్గ ఇన్ ఛార్జి పానెం చిన్న హనిమి రెడ్డి, వైసిపి రేపల్లె నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఈవూరు గణేష్, వైసిపి వేమూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యుటిఎఫ్ మోడల్ టెస్ట్ పేపర్ల ఆవిష్కరణ

ప్రజాశక్తి - చీరాల

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ప్రచురణల కమిటీ ఆధ్వర్యంలో రూపొందించబడిన ఎస్ఎస్‌సి-2025 మోడల్ టెస్ట్ పేపర్లను శుక్రవారం ఆవిష్కరించారు. స్థానిక యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో యుటిఎఫ్ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు చేతుల మీదుగా ఈ మోడల్ టెస్ట్ పేపర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అడుగుల శ్రీనివాసరావు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో ముద్రించబడిన ఎస్ఎస్‌సి మోడల్ పేపర్ల నుంచి పదోతరగతి పబ్లిక్ పరీక్షలలో 80 శాతానికి పైగా ప్రశ్నలు వస్తున్నట్లు తెలిపారు. పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించేందుకు మోడల్ టెస్ట్ పేపర్లు విద్యార్థులకు ఉపయోగ పడుతున్నట్లు తెలిపారు. ఈ ఏడాది మారిన సిలబస్ ఆధారంగా రూపొందించబడిన పుస్తకాలను ఎక్కువ మంది విద్యార్థులు చేత చదివించి మంచి ఉత్తీర్ణత సాధించేలా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ బాపట్ల జిల్లా గౌరవాధ్యక్షుడు సిద్ధం పాపారావు, జిల్లా కార్యదర్శి పి.సురేష్, జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ పి.సీతారామరాజు, జిల్లా ఎయిడెడ్ కన్వీనర్ కుర్రా శ్రీనివాస్ రావు, కొత్తపేట జడ్‌పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుమ్మా శ్రీనివాసరావు, చీరాల పట్టణ అధ్యక్షుడు రాజేష్, మండల అధ్యక్షుడు నాగమల్లేశ్వరరావు, వేటపాలెం మండల ప్రధాన కార్యదర్శి శ్రీమన్నారాయణ, జానీ బాషా ,శ్రీమన్నారాయణ, లక్ష్మీనారాయణ, వీర ప్రసాదు, సిఐటియు జిల్లా నాయకులు ఆంజనేయులు, బాబూరావు, వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

మోడల్ టెస్టు పేపర్స్ ఆవిష్కరిస్తున్న నాయకులు

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

ప్రజాశక్తి- చీరాల

భూ సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దారు గోపి కృష్ణ తెలిపారు. మండల పరిధిలోని ఈపురు పాలెం గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ రైతుల భూ సమస్యలకు సంబంధించిన రెవెన్యూ రికార్డులు అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. అనంతరం రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ శివ సుబ్రహ్మణ్యం, డిప్యూటీ తహశీల్దారు అర్జున్, ఆర్ఐ కుమార్,సెక్రటరీ బాపూజీ, ఎండోమెంట్ మేనేజర్ శివ నాగదాసు , సర్వేయర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

బల్లికురవ : మండల పరిధిలోని గుంటుపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు రవి నాయక్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులకు భూ సమస్యలు ఉంటే రెవెన్యూ సదస్సులో అర్జీలు అందజేసి పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిటీ రవికుమార్, సర్పంచ్ కష్ణ కుమారి, శివనార్నాయణ, రైతులుపాల్గొన్నారు.

సంతమాగులూరు : భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మండల ప్రత్యేక అధికారి ఎం. రమేష్ బాబు తెలిపారు. మండల పరిధిలోని ఏల్చూరు గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో రెవెన్యూ, అటవీ, దేవదాయ, వక్ఫ్, మండల, గ్రామ స్థాయి అధికారులు పాల్గొంటున్నట్లు తెలిపారు. రైతులకు భూ సమస్యలు ఉంటే రెవెన్యూ సదస్సులో అర్జీ అందజేసి పరిష్కరించు కోవాలన్నారు. తోట ఆంజనేయులు స్వామి గుడికి వెళ్లే రహదారిని కొందరు ఆక్రమించి షెడ్లు ఏర్పాటు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. ఫలితంగా గుడికి వెళ్లేందుకు ప్రజలు ఇబ్బంది పడుతున్నట్లు వారు పేర్కొన్నారు. రహదారి స్థలంలో ఆక్రమణలు తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఈ సందర్భంగా పట్టాదారు పాస్ పుస్తకాలకు ఐదు, భూ ములను సర్వే కోసం మూడు అర్జీలు అందజేసినట్లు విఆర్ఒ రామబ్రహ్మం తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు రాఘవరావు, ఆర్ఐ రామారావు, ఎండోమెంట్ ఇఒ కష్ణారెడ్డి, రెవెన్యూ డిటీ భాస్కర్ రెడ్డి, విఆర్ఒ జ్యోతి బాబు తదితరులు పాల్గొన్నారు.

సంతమాగులూరులో అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేత

ప్రజాశక్తి- బాపట్ల

ఈనెల 15న అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయిలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు శుక్రవారం నిర్వహించినట్లు జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాధిక్ తెలిపారు. వ్యాసరచన పోటీల్లో బాపట్ల మండలం నర్సాయపాలెం ఎస్‌పిఎ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం విద్యార్థిని డి. ప్రత్యూష ప్రథమ స్థానం. అద్దంకి మండలం చక్రాయపాలెం జడ్‌పిహెచ్ఎస్ విద్యార్థి ఎ. అమత ద్వితీయ స్థానం. జె పంగులూరు మండలం కొండ మంజులూరు ఎస్ఆర్‌జె ఆర్‌వై జడ్ఎ హెచ్ఎస్ విద్యార్థి పవన్ గోపికష్ణ తతీయ స్థానం సాధించినట్లు ఆయన తెలిపారు. వక్తృత్వ పోటీల్లో అద్దంకి మండలం చక్రాయపాలెం జడ్‌పిహెచ్ఎస్ విద్యార్థిని ఎ. అమత ప్రథమ స్థానం, వేటపాలెం ఎంజెపి ఏపీ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థి కెవి.యశ్వంత్ ద్వితీయ స్థానం, నగరం మండలం ఉల్లిపాలెం జెడ్‌పిహెచ్ఎస్ విద్యార్థిని కె.దీపిక తృతీయ స్థానం సాధించినట్లు తెలిపారు. క్విజ్ పోటీల్లో నరసాయ పాలెం ఎస్‌పిఎ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థినిఎం. హనీ ,టి.కళ్యాణి ప్రథమ స్థానం, జె.పంగులూరు మండలం చందలూరు జడ్‌పిహెచ్ ఎస్ విద్యార్థిని ఎ. నందిని, ఎన్.సాహితీప్రియ ద్వితీయ స్థానం, నిజాంపట్నం జడ్‌పి హెచ్ఎస్ విద్యార్థి పి.సాకేత్, ఎం.లక్ష్మీధర్ తతీయ స్థానం సాధించినట్లు ఆయన తెలిపారు. విజేతలకు జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, బాపట్ల, చీరాల ఉప విద్యాశాఖ అధికారులు వెంకటేశ్వరు శ్రీనివాసరావు, బాపట్ల ఎంఇఒ ఎస్. నిరంజన్ , సరస్వతి మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు ఎ. రమాదేవి అభినందించారు.

ప్రశంసా పత్రాలు అందిస్తున్న అధికారులు

ప్రజాశక్తి 5
శనివారం 14 డిసెంబర్ 2024

ఎరుపెక్కిన చీమకుర్తి

ప్రజాశక్తి-చీమకుర్తి

సిపిఎం 14వ జిల్లా మహాసభ సందర్భంగా చీమకుర్తిలో ప్రధాన వీధి ఎరుపెక్కింది. స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ సెంటర్ నుంచి బూచేపల్లి కల్యాణ మండపం వరకూ సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ముందు బాగాన ఎర్రని జెండాలు పూని మహిళలు కవాతు చేశారు. రోడ్డుకు ఇరు వైపులా ఎర్రని తోరణాలు, ఎర్ర దుస్తులతో మహిళలు, నాయకుల ప్రదర్శన ఆకట్టుకుంది. మొదటి వరుసలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు , కారుసాల సుబ్బరావమ్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు కె.ఉమామహేశ్వరరావు , పూనాటి ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్‌కె.మాబు, సిపిఎం జిల్లా నాయకులు పమిడి వెంకటరావు, కాలం సుబ్బారావు, పూసపాటి వెంకటరావు, పల్లాపల్లి ఆంజనేయులు నడిచారు. పలు సెంటర్లలో డప్పు వాయిద్యాలు, మహిళల కోలాటాలు, నాయకుల కేరింతల నడుమ ర్యాలీ సాగింది. లెనిన్, మార్క్స్, మోడీ, ఆదాని విచిత్ర వేషధారణలు ఆకట్టుకున్నాయి,. ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో అభ్యుదయ గేయాలు అలరించాయి. ప్రజానాట్యమండలి నాయకులు వేదికపై నిర్వహించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ర్యాలీలో ట్రాక్టర్ల ర్యాలీ, బైక్ ర్యాలీ నడిచాయి. జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన వేలాది మంది సిపిఎం నాయకులు, కార్యకర్తలు, అబిమానులు ర్యాలీలో పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సుబ్బరావమ్మ

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై. వెంకటేశ్వరావు

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా క్యాదర్శి సయ్యద్ హనీఫ్

అభ్యుదయ గేయాలు ఆలపిస్తున్న ప్రజా నాట్యమండలి కళాకారులు

లెనిన్ వేషధారణలో అభిమాని

డప్పు కళాకారుల విన్యాసాలు

ర్యాలీలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపకులు

విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి-వేటపాలెం

స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు జెఎన్‌టియు కాకినాడ వాలీబాల్ జట్టుకు ఎంపికైనట్లు కళాశాల సెక్రటరీ వనమా రామ కష్ణారావు, కరస్పాండెంట్ ఎస్.లక్ష్మణరావు తెలిపారు. ఇటీవల నరసరావు పేట ఇంజినీరింగ్ కాలేజిలో జెఎన్‌టియు కాకినాడ సెంట్రల్ జోన్ ఇంటర్ కాలేజీల వాలీబాల్-2024 పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీలు జి.తేజ, ఆర్. రమణ పాల్గొని ప్రతిభ చూపి జెఎన్‌టియు కాకినాడ జట్టుకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ కె. జగదీష్ బాబు తెలిపారు. ఈ నెల 18 నుంచి 22 వరకూ యునివర్సిటీ ఆఫ్ కేరళలో నిర్వహిస్తున్న ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్ పోటీలలో జెఎన్‌టియు కాకినాడ జట్టు తరపున ఆ విద్యార్థులు పాల్గొనున్నట్లు వ్యాయామ ఉపాధ్యాయులు అన్నం శ్రీనివాసరావు తెలిపారు. జెఎన్‌టియు కాకినాడ జట్టుకు ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్, వివిధ విభాగాధిపతులు, వ్యాయామ ఉపాధ్యాయుడు అన్నం శ్రీనివాసరావు, కళాశాల మేనేజరు ఆర్‌వి. రమణమూర్తి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

చక్రాయపాలెం విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి-అద్దంకి

అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా నిర్వహించిన జిల్లాస్థాయి వక్తృత్వ పోటీల్లో చక్రాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థిని ఎ. అమత ప్రథమ స్థానంలో నిలిచింది.ఈ సందర్భంగా అమతను జిల్లా విద్యాశాఖ అధికారి నిరంజన్ , జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్, బాపట్ల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎ. రమాదేవి, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి గల్లా వెంకటేశ్వర్లు, చక్రాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కెవి. శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్ అభినందించారు

41 మంది ఉద్యోగాలకు ఎంపిక

ప్రజాశక్తి-పర్చూరు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక బిఎఆర్ అండ్ టిఎ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో యాక్సిస్‌బ్యాంక్, ఎస్‌బిఐ క్రెడిట్ కార్డ్స్, జిపిటో,ఫ్లెక్స్ టెక్ సొల్యూషన్స్,హెట్రో ల్యాబ్‌లు కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. జాబ్ మేళాకు మొత్తం 41 నిరుద్యోగ యువతీ,యువకులు హాజరు కాగా 19 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి పి. ప్రణయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సజ్జా శేషు కుమారి, జిల్లా ఉపాధికల్పనా అధికారి బి. శ్రీనివాస్ , పర్చూరు నియోజకవర్గ ఏరియా స్కిల్‌హబ్ కోఆర్డినేటర్ పి. వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో విఆర్‌ఒ మృతి

ప్రజాశక్తి - నగరం

బాలకోటేశ్వరరావు(ఫైల్)

నగరం విఆర్‌ఒగా పనిచేస్తున్న మోపిదేవి బాలకోటేశ్వరావు (43) గుండెపోటుతో శుక్రవారం మృతి చెందాడు బాల కోటేశ్వరరావుకు గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించారు. హాస్పిటల్‌లో బాలకోటేశ్వరం‌ావును పరీక్షించిన వైద్యులు అప్పటికే ఆయన మృతిచెందినట్లు గా నిర్ధారించారు. బాలకోటేశ్వరావు మతి పట్ల పలువురు విఆర్‌ఒలు, గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

జర్నలిస్టులపై దాడికి నిరసన

ప్రజాశక్తి- పర్చూరు

పర్చూరులో వినతి పత్రం అందజేస్తున్న విలేకర్లు

జర్నలిస్టులపై దాడిని ఖండిస్తూ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా విలేకర్లు మాట్లాడుతూ వైఎస్ఆర్ కడప జిల్లా వేముల తహశీల్దార్ కార్యాలయం వద్దకు మీడియా కవరేజ్ కోసం వెళ్లిన విలేకర్లు రాజారెడ్డి, శ్రీనివాసరావుపై టిడిపి నాయకులు పేర్లి శేషారెడ్డి, కళ్యాణ్ కుమార్ రెడ్డి విచక్షణా రహితంగా దాడిచేసినట్లు తెలిపారు. మైకులు, కెమెరాలు కూడా లాక్కున్నట్లు తెలిపారు. జర్నలిస్టులపై దాడికి పాల్పడటం హేయమైన చర్య అని తెలిపారు. ఈ దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. జర్న లిస్టులపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ డిప్యూటీ తహశీల్దారు అరుణకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో విలేకర్లు కె.రవి, షేక్ అయూబ్, షేక్ రహమాన్, వై.శామ్యూల్, బి.నాగేశ్వరరావు, షేక్ బాషా, దళిత నాయకుడు ఎన్. కిషోర్, సిపిఎం నాయకుడు ఎం.డేవిడ్ పాల్గొన్నారు.

కొల్లూరు : వైఎస్ఆర్ కడప జిల్లా వేముల మండలంలో నీటి సంఘాల ఎన్నికలను కవరేజ్ చేసేందుకు వెళ్లిన విలేకర్లపై దాడి చేయడాన్ని ఖండిస్తూ స్థానిక విలేకర్లు నిరసన తెలిపారు. అనంతరం నిందితులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దారు శ్రీనివాస రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో విలేకర్ల పాల్గొన్నారు.

రేపల్లె : జర్నలిస్టులపై దాడికి పాల్పడిన నిందితులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రేపల్లె తహశీల్దారు కార్యాలయం విలేకర్లు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా విలేకర్లు మాట్లాడుతూ వైఎస్ఆర్ కడప జిల్లా పులివెందల నియోజకవర్గం వేముల మండల తహశీల్దారు కార్యాలయం వద్దకు మీడియా కవరేజ్ కోసం వెళ్లిన విలేకర్లపై టిడిపి నాయకులు భౌతికదాడికి పాల్పడినట్లు తెలిపారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉండే విలేకర్ల భద్రతకు కల్పించేందుకు ప్రభుత్వం చట్టాలను పటిష్టంగా అమలు చేయాలన్నారు. విలేకర్లపై భౌతిక దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దారు ఎం.శ్రీనివాస రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో విలేకర్లు బొడ్డు మణివరకుమార్, శీలం సోమయ్య, నాగప్రసాద్, చింతల సురేష్, బడుగు నాగరాజు, పోలుబోయిన నాగబాబు, జాలాది అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

పంటల బీమా నమోదు చేయించుకోవాలి

ప్రజాశక్తి- పర్చూరు

పర్చూరు, ఇంకొల్లు, కారంచేడు, యద్దనపూడి మండలాల్లో రబీ సీజన్‌లో పంటలు సాగు చేసిన రైతులు తప్పనిసరిగా పంట బీమా నమోదు చేయించుకోవాలని ఎడిఎ మోహన్ రావు తెలిపారు. వరికి ఎకరాకు రూ.126, మొక్కజొన్నకు ఎకరాకు రూ.105, జొన్నకు రూ. 38, మినుముకు ఎకరాకు రూ.60, పెసరకు ఎకరాకు రూ.36, వేరుశనగకు ఎకరానికి రూ.60, శనగకు ఎకరాకు రూ.84 వంతున ప్రీమియం చెల్లించాలన్నారు. వరి పంటకు ఈనెల 31లోపు, ఇతర పంటలకు ఈనెల 15 లోపు ప్రీమియం చెల్లించేందుకు గుడువు ఉన్నట్లు తెలిపారు.

నిబంధనలు పాటించని

విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - రేపల్లె

వినతి పత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నిబంధనలు పాటించని ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థల యాజ మాన్యాలపై చర్యలు తీసుకోవాలి ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల విద్యాశాఖ కార్యాలయంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు నవీన్, సూర్య మాట్లాడుతూ రేపల్లె పట్టణంలోని ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థలు నిబంధనలకు వ్యతిరేకంగా సెలవు రోజుల్లోనూ పాఠశాలలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాత్రి 9 గంటల వరకూ తరగతులు నిర్వహించి విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయం గురించి అనేక సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యార్థుల మానసిక ఆరోగ్య పరి స్థితులు, భవిష్యత్తు దష్టిలో పెట్టుకుని సెలవు రోజుల్లో పాఠశాలలు నిర్వహించకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. నిబంధలన మేరకే విద్యాసంస్థల నిర్వాహణకు అనుమతి ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు.

మాట్లాడుతున్న తహశీల్దార్ బాలకిషోర్

సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

ప్రజాశక్తి-పుల్లలచెరువు

భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ బాలకిశోర్ తెలిపారు. మండలంలోని రాచకొండలో రెవెన్యూ సదస్సు శుక్రవారం జరిగింది. ముందుగా ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ బాలకిశోర్ మాట్లాడుతూ సదస్సులో ప్రజల నుంచి వచ్చే ప్రతి అర్జీని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామన్నారు. సమస్య పరిష్కారం ఆయినదా లేదా అనేది ఫోన్‌కు మెసేజ్ వస్తుందన్నారు. భూ సమస్యలున్న వారంతా అర్జీలు అందజేసి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. ఈ సదస్సులో 13 అర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ రామునాయక్, వీఆర్వో చెన్నయ్య, గ్రామ సర్వేయర్, ప్రజలు పాల్గొన్నారు.

పిచ్చయ్యను సన్మానిస్తున్న నూకసాని

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

ప్రజాశక్తి-గిద్దలూరు

ఒంగోలు పట్టణంలోని కెబి రెస్టారెంట్లో నిర్వహించిన ఆత్మీయ అభినందన సభకు ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ హాజరయ్యారు. ఇటీవల రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన డాక్టర్ మొర్రి పిచ్చయ్యను ఘనంగా సన్మానించారు. జై శ్రీకృష్ణ బిసి సమితి వ్యవస్థాపకులు వి కృష్ణారావు ఆధ్వర్యంలో, జై శ్రీకృష్ణ బిసి సమితి అధ్యక్షులు డాక్టర్ పెరుగు మురళీకృష్ణ ఈ ఆత్మీయ అభినందన సభకు అధ్యక్షత వహించారు. బాలాజీ మాట్లాడుతూ.. విద్యారంగంలో మొర్రి పిచ్చయ్య విశేష కృషి చేసినందుకు ఈ అవార్డుకు ఎంపికయ్యారని, వీరి సేవలు అభినందనీయమని ప్రశంసించారు. ద్రావిడ దేశం పార్టీ వ్యవస్థాపకులు వీ కృష్ణారావు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తిని సమర్ధవంతంగా నిర్వర్తిస్తూ యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా పలు సామాజిక కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. ఈ అవార్డు మన జిల్లా వాసికి రావడం గర్వంగా ఉందన్నారు. జై శ్రీకృష్ణ బిసి సమితి అధ్యక్షులు డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ.. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడంలోనూ, విద్యార్థులను పోటీ పరీక్షలకు సన్నద్ధం చేయటంలోనూ, విద్యార్థులలో దాగిన నైపుణ్యాలను వెలికితీయడంలోను ప్రధాన పాత్ర పోషిస్తున్నరన్నారు. అవార్డు గ్రహీత డాక్టర్ మొర్రి పిచ్చయ్య మాట్లాడుతూ.. తన వృత్తిపరమైన, సామాజిక సేవా కార్యక్రమాలను పరిగణలోకి తీసుకొని రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు తనను అవార్డుకు ఎంపిక చేశారని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి లోకేష్ చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో జై శ్రీకృష్ణ బిసి సమితి సభ్యులు డాక్టర్ శ్రీకాంత్, రవి కిరణ్, గురు ప్రసాద్, శ్రీనివాస్ కృష్ణ, సురేష్, రంజిత్, శ్రీనివాసులు, చిరంజీవి, చంటి తదితరులు పాల్గొని దుశ్శాలువలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అభినందన సభలో పాల్గొని తనను సన్మానించిన జై శ్రీకృష్ణ బిసి సమితి కార్యవర్గ సభ్యులకు పిచ్చయ్య ధన్యవాదాలు తెలియజేశారు.

సంక్రాంతి నాటికి గుంతలు లేని రహదారులు

రహదారులు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

ప్రజాశక్తి-బేస్తవారిపేట

రాష్ట్రంలో సంక్రాంతి పండుగ నాటికి గుంతలు లేని రహదారుల నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తున్నామని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి న్నారు. బుధవారం బేస్తవారిపేట మండలంలోని కోనపల్లి రోడ్‌లో చేపట్టిన మరమ్మతులను గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డితో కలిసి తనిఖీ నిర్వహించారు. మొదటిసారిగా గిద్దలూరు నియోజకవర్గంలోని బేస్తవారి పేట మండలానికి వచ్చిన మంత్రికి ఆ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. కొత్తపల్లి గ్రామ సమీపంలో దెబ్బతిన్న రోడ్డుకు చేస్తున్న మరమ్మతులను పరిశీలించారు. ఆ గ్రామ మహిళలతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పింఛన్ సక్రమంగా పంపిణీ అవుతుందా లేదా అని ఓ మహిళను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడు తూ రాష్ట్రంలో రహదారులు, భవనాల శాఖ పరిధిలో రహదారుల మరమ్మతులకు 861 కోట్ల రూపాయలను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ప్రకాశం జిల్లాలో 1,313 కిలో మీటర్ల మేర రోడ్ల మరమ్మతులకు రూ.21.38 కోట్లు నిధులు కేటాయించినట్లు ఆయన తెలిపారు. జనవరి 15 నాటికి రోడ్ల మరమ్మతులు పూర్తి చేయాలని నిర్ణయించిన ప్పటికీ వర్షాల కారణంగా కొంత జాప్యం జరిగిందన్నారు. ఏదేమైనా జనవరి నెలాఖరుకు రోడ్ల మరమ్మతులను పూర్తి చేయడమే లక్ష్యంగా నిర్ణయించుకున్నామని ఆయన తెలిపారు. రోడ్ల మరమ్మతులలో నాణ్యత పాటించేలా

రోడ్డు మరమ్మతు పనులు పరిశీలిస్తున్న మంత్రి జనార్దన్‌రెడ్డి

ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఒక్క రోడ్డు నిర్మాణం కూడా చేపట్టలేదని, పైగా రోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరు చేయలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రోడ్ల నిర్మాణానికి చిత్తశుద్ధితో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల సారథ్యంలో రాష్ట్రానికి పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం రోడ్లను నిర్లక్ష్యం చేయడం వలన మౌలిక సదుపాయాలు లేక పరిశ్రమలు, టూరిజం రంగాలు పూర్తిగా దెబ్బ తిన్నాయని దీంతో ఉపాధి లేక యువత పక్క రాష్ట్రాలకు వలస పోతున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో టిసిఎస్, బిపిసిఎల్, గూగుల్ సంస్థలు వేల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ప్రభుత్వంతో ఒప్పందం

మంత్రి బీసీతో చర్చిస్తున్న గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

చేసుకున్నారన్నారు. దీని ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడి వలస వెళ్లాల్సిన పరిస్థితి నుంచి బయటపడవచ్చని అన్నారు. గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో 200 కిలోమీటర్లు పైగా రోడ్ల మరమ్మతులకు నాలుగు కోట్ల రూపాయలను ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఈ సందర్భంగా గిద్దలూరు నియోజకవర్గంలో నెలకొన్న రహదారుల పరిస్థితిపై మంత్రికి అశోక్‌రెడ్డి వివరించారు. కోనపల్లె నుంచి సిఎస్‌పురం వెళ్లే రోడ్డుకు, రాజుపాలెం రోడ్డుకు, సింగరపల్లె నుంచి మైదుకూరు రోడ్డుకు నిధులు కేటాయించాలని మంత్రికి విన్నవించారు. వెనుకబడిన గిద్దలూరు నియోజకవర్గంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టి రోడ్లకు నిధులు కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మంత్రి వెంట ఆర్అండ్‌బి అధికారులు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కామేపల్లివారిపాలెంలో జరుగుతున్న రెవెన్యూ సదస్సు

రెవెన్యూ సదస్సుకు 20 అర్జీలు

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని కామేపల్లివారిపాలెం గ్రామంలో శుక్రవారం జరిగిన రెవెన్యూ సదస్సుకు రైతుల నుంచి 20 అర్జీలు దాఖలయ్యాయి. పట్టాదారు పాస్ పుస్తకాలు, సర్వే కొలతల నిమిత్తం అధికంగా అర్జీలు దాఖలయ్యాయి. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ ఎస్ వరకుమార్, తహశీల్దార్ వేమూరి ఆదిలక్ష్మి, కామేపల్లివారిపాలెం సర్పంచ్ జాగర్లమూడి గౌతమి, డిప్యూటీ తహశీల్దార్ ఎస్కే మాబు సుభాని, వీఆర్వో దాసరి శ్రీనివాసరావు, కంప్యూటర్ ఆపరేటర్ ఐ నాగేశ్వరరావు, సర్వేయర్లు ప్రవీణ్, హిమాం కాసిం, ఎండోమెంట్ ప్రతినిధి మద్దినేని శ్రీనివాసరావు, టిడిపి నాయకులు కామేపల్లి వెంకటేశ్వర్లు, జాగర్లమూడి సుబ్బారావు, పలువురు రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఏరియా వైద్యశాల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

డాక్టర్ దేవర యదిద్యా

యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఆ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ దేవర యదిద్యా తెలిపారు. విలేకర్లతో ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, మార్కాపురం సబ్ కలెక్టర్ బి సహధిత్ వెంకట త్రివినాగ్ ప్రత్యేక చొరవతో రూ.7.50 లక్షల వ్యయంతో వైద్యశాల ప్రాంగణంలో మట్టి తోలి చదును చేయిస్తున్న ట్లు తెలిపారు. దాతల సహకారంతో 135 బెడ్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దీంతో ప్రతిరోజూ వంద మంది రోగులు ఇబ్బంది లేకుండా వినియోగించుకుం టున్నట్లు తెలిపారు. టాటా వారి సహకారంతో జనవరిలోనే శుద్ధజల బోరు ఏర్పాటు చేయను న్నట్లు తెలిపారు. అలాగే రూ.30 లక్షల వ్యయంతో అత్యాధునిక పరికరాలతో క్రిటికల్ కేర్ యూనిట్‌ను ఏర్పాటు చేయను న్నట్లు చెప్పారు. రూ.22 లక్షల వ్యయంతో ఆసుపత్రి ప్రాంగణంలో గార్డెన్ ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. సోలార్ లైటింగ్ ఏర్పా టు చేయనున్నట్లు తెలిపారు. ఈ పాటికే ప్రతిరోజూ 700 మంది రోగు లు వైద్య చికిత్సలు పొందుతున్నారన్నారు. అన్ని విభాగాలకు ప్రత్యేక వైద్య నిపుణులు ఉన్నట్లు చెప్పారు. నెలకు 150 దాకా వివిధ రకాల ఆపరేషన్లు జరుగుతున్నాయన్నారు. డయాల సిస్ యూనిట్ కిడ్నీ రోగులకు అందుబాటులో ఉందన్నారు. ఏరియా వైద్యశాలలో ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఖరీదైన వైద్యాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. ఆరోగ్యశ్రీ సౌకర్యం కూడా ఉందన్నారు. రానున్న రోజుల్లో దాతలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఏరియా వైద్యశాలను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

గతుకుల రోడ్డుతో ప్రయాణం ఎలా?

ప్రజాశశక్తి-యర్రగొండపాలెం

గత ప్రభుత్వంలో రహదారుల ఊసెత్తిన పాపానపోలేదు. అందుకే రోడ్లు గుంతలమయమై నరకానికి నకళ్లుగా మారాయి. యర్రగొండపాలెం నుంచి పుల్లలచెరువు, త్రిపురాంతకం రహదారులలో ప్రయాణం చేయాలంటే నరకం కనిపిస్తోందని ప్రయాణికులు పేర్కొంటున్నారు. త్రిపురాంతకం రహదారిలో నిత్యం వినుకొండ, విజయవాడ, తెనాలి వైపు బస్సులు తిరుగుతుంటాయి. యర్రగొండపాలెం నుంచి త్రిపురాంతకం 18 కిలోమీటర్ల దూరం ఉంది. ఈ 18 కిమీ దూరంలో ప్రయాణం 40 నిమిషాలు పడుతుంది. అడుగడునా పెద్ద పెద్ద గుంతలు ఉండటంతో నడుములు విరుగుతున్నాయని వాహనదారులు అంటున్నారు.

రెండు రహదారులకు అనుమతులు..

యర్రగొండపాలెం నుంచి త్రిపురాంతకం వరకు రెండు రహదారులకు అనుమతులు వచ్చాయి. అయితే ఈ రహదారి వేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడం తో ఆ పనులు నిలిచిపోయాయి. సింగల్ రోడ్డు కావడం, పిచ్చి

అధ్వాన రహదారితో అగచాట్లు

అధ్వానంగా ఉన్న రహదారి

చెట్లు ఉండటంతో ఈ రహదారిలో ప్రయాణించాలం టేనే భయపడుతున్నామని వాహనదారులు చెబుతున్నారు. ఈ రహదారిలో రాత్రి సమయంలో అయితే రాలేక త్రిపురాంతకం నుంచి జంక్షన్ మీదుగా యర్రగొండపాలెం రావాల్సి వస్తోందని వాహనదారులు చెబుతున్నారు. అంతేకాకుండా 40 కిలోమీటర్లు దూరం పెరుగుతుందని అంటున్నారు.

అంచుల వద్ద తరచూ ప్రమాదం..

యర్రగొండపాలెం నుంచి పుల్లలచెరువు వెళ్లే రహదారి అయితే మరి దారుణంగా ఉంది. ఈ రోడ్డు మధ్యలో గుంతలు ఉండగా, మరోవైపు రోడ్డు అంచులు పూర్తిగా తారు లేచిపోయాయి. ఈ రహదారిలో ద్విచక్ర వాహనాలపై వెళ్లలేకపోతున్నామని వాహనదారులు చెబుతున్నారు. అంచులు సరిగా లేకపోవడంతో ప్రమాదాలు ఎక్కువగా జరిగి గాయపడుతున్నట్లు వారు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేసి రోడ్లు వేయాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు. ఈ రహదారుల విషయంలో ఆర్అండ్‌బీ జేఈ షేక్ షబ్బీర్‌ను వివరణ కోరగా యర్రగొండపాలెం నుంచి త్రిపురాంతకం రెండు రహదారులకు అనుమతులు వచ్చాయని, 2025 జనవరి నెలలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. యర్రగొండపాలెం నుంచి పుల్లలచెరువు రోడ్డు మరమ్మతులకు అనుమతులు వచ్చాయని త్వరలో మరమ్మతులు చేపడతామని వెల్లడించారు.

పోలీసు కస్టడీకి విజయాపాల్

రఘురామకృష్ణంరాజు కేసులో రెండ్రోజులు విచారణ

ప్రకాశం ఎస్పీ ఎదుట హాజరుకు ఒంగోలుకు తరలింపు

విజయాపాల్‌ను ఒంగోలు తరలిస్తున్న పోలీసులు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

మాజీ ఎంపీ, ప్రస్తుత డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణంరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో అరెస్టయి రిమాండులో ఉన్న సిఐడి విశ్రాంత అదనపు ఎస్పీ విజయాపాల్‌ను రెండు రోజులు పోలీసు కష్టడికి కోర్టు అనుమతించింది. దీంతో ఆయన్ను శుక్రవారం విచారణకు ఒంగోలుకు తీసుకువచ్చారు. గుంటూరు జైలులో ఉన్న ఆయనను లోతుగా విచారించేందుకు రెండు రోజులు కష్టడికి ఇవ్వాలని ప్రత్యేక విచారణ అధికారిగా ఉన్న ప్రకాశం ఎస్పీ దామోదర్ కోర్టును అనుమతి కోరారు. ఆయన విజ్ఞప్తి మేరకు కోర్టు రెండు రోజులు విచారణకు పోలీసు కస్టడీకి ఆదేశాలు ఇచ్చింది. శుక్రవారం మధ్యాహ్నం ఆయన్ను గుంటూరు నుంచి ప్రకాశం జిల్లా ఎస్పీ కార్యాలయానికి తరలించి విచారించారు. శనివారం కూడా విచారించి తిరిగి జైలుకు అప్పగించనున్నారు. ఆయన విచారణకు పూర్తిగా సహకరించలేదని పోలీసు వర్గాలు వెల్లడించాయి. రఘురామకృష్ణంరాజు పిర్యాదు మేరకు ఆయనతో పాటు మాజీ సిఎం జగన్‌పైనా, పలువురు మాజీ సిఐడి అధికారులపైనా కేసు నమోదైంది. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం విచారణ కోసం ప్రకాశం ఎస్పీని ప్రత్యేక విచారణ అధికారిగా నియమించిన సంగతి తెలిసిందే. ఇటీవల చేసిన విచారణలో టార్చర్‌కు సంబంధించి విజయాపాల్ పూర్తిగా వివరాలు చెప్పలేదు. దీంతో ఈ కేసులో మరింత పురోగతి కోసం తిరిగి విచారించాలని నిర్ణయించిన ఎస్పీ దామోదర్ కోర్టు నుంచి అనుమతి రాగానే శుక్రవారం లోతుగా విచారించారని సమాచారం. జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆయన్ను అత్యంత రహస్యంగా విచారణ చేస్తున్నారు. మీడియాను అక్కడికి రాకుండా చర్యలు తీసుకున్నారు. విజయాపాల్ ఇచ్చిన సమాధానం ఆధారంగానే మిగతా వారిని విచారించాల్సి ఉంది. అందుకు తగ్గ సమాచారం రానందునే తిరిగి మరో రెండు రోజులు విచారిస్తున్నారు.

సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

ప్రజాశక్తి-కొండపి

సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ పి.మురళి తెలిపారు. కొండపి మండలంలోని ఇలవరలో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. వివిధ సమస్యలపై 14 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రీసర్వే డీటీ కాసియ్య, మండల ఇన్‌ఛార్జి సర్వేయర్ రాజు, ఆర్ఐ శ్రీనివాసులు, వీఆర్వో తదితరులు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు: మండలంలోని కనపర్తి గ్రామంలో శుక్రవారం రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా 19 దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కె.ప్రవీణ్ కుమార్, ఆర్ఐ రమేష్, సర్వేయరు రత్నాకర్, వీఆర్వోలు భాగ్యారావు, ఏసయ్య, చంద్రమోహన్, రైతులు పాల్గొన్నారు.

మద్దిపాడు: మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు 23 ఫిర్యాదులు అందినట్లు తహశీల్దార్ సుజన్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సుబ్బారెడ్డి, ఎంపీటీసీ వీరాంజనేయులు, టిడిపి నాయకులు రాఘవ, డిటి అజయ్ కుమార్ రెడ్డి, ఆర్ఐ రమణయ్య, మండల సర్వేయర్ అంజనాదేవి అధికారులు పాల్గొన్నారు.

శింగరాయకొండ: శింగరాయకొండ పంచాయతీ పరిధిలోని బైరేగి మాన్యం అంగన్‌వాడీ భవనానికి స్థలం కేటాయించాలని శుక్రవారం రెవెన్యూ సదస్సులో వినతిపత్రం అందజేశారు. శుక్రవారం తహసీల్దార్ టి.రవి అధ్యక్షతన రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల శాఖ అధికారి జి.అర్చన, ఆర్ఐ వి.ప్రసాద్ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కార్యదర్శి పి.కృష్ణవేణి పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందజేసిన విద్యార్థులు

వృద్ధులకు నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి-ఒంగోలు

పిల్లలకు దూరంగా, వృద్ధాశ్రమంలో జీవనం గడుపుతున్న వారికి క్విస్ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు బాసటగా నిలిచారు. ఒంగోలులోని సమత మహిళా వేదిక ఓల్డేజ్ హోమ్‌ని విద్యార్థులు గురువారం సందర్శించారు. అక్కడ ఆశ్రయం పొందుతున్న వృద్ధులకి తమవంతు సాయంగా నిత్యావసరాలను అందించారు. మినీ క్రిస్మస్ వేడుకలు చేసుకున్నారు. వృద్ధులతో కేక్ కట్ చేయించారు. పాటలు పాడుతూ, డ్యాన్సలు చేస్తూ వృద్ధులను ఆహ్లాదపరిచారు. విద్యార్థులతో పాటు వృద్ధులు కూడా డ్యాన్సలు వేస్తూ ఆనందంగా గడిపారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల పిల్లలకు చదువుతో పాటు సామాజిక బాధ్యత పెరుగుతుందని, విలువలు పెంపొందుతాయని క్విస్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం తెలిపింది.

మహాగర్జనకు తరలిరావాలి

ప్రజాశక్తి-టంగుటూరు

మాట్లాడుతున్న అశోక్ బాబు

గుంటూరులో ఈనెల 15న నిర్వహించనున్న మాలల మహాగర్జనకు రాష్ట్రంలోని యువకులు, నాయకులు భారీగా తరలిరావాలని మాల మహానాడు నాయకుడు అశోక్ బాబు పిలుపునిచ్చారు. శుక్రవారం టంగుటూరులో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల రోజుల నుంచి కొంతమంది నాయకులు, దళిత ద్రోహులు, వర్గీకరణ ఉద్యమం నుంచి తప్పుకోవాలని లేకపోతే ఇబ్బందులు పడతావని హెచ్చరిస్తున్నారన్నారు. నేను ఇబ్బంది పడినా బాధ లేదు కానీ భవిష్యత్తులో మాల, మాదిగల ఐక్యత దెబ్బ తినకూడదన్నారు.

వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు

ప్రజాశక్తి-చెరుకుపల్లి

మండల పరిధిలోని నడింపల్లి గ్రామానికి చెందిన షేక్ మొహమ్మద్ ఖాసిం వలి ఈనెల రెండో తేదీ నుంచి కనిపించడం లేదని ఆయన తల్లి షేక్ కరీమునిస చెరుకుపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. చెరుకుపల్లిలో గ్లోబల్ కంప్యూటర్స్ అండ్ మొబైల్స్ అనే షాప్ నిర్వహిస్తున్న తన చిన్న కుమారుడు డిసెంబర్ రెండవ తేదీ నుండి కనిపించడం లేదని ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి -యద్దనపూడి: మండల పరిధిలోని పూనూరు గ్రామానికి చెందిన నల్లబోతుల కోటమ్మకు ఇల్లు రెండేళ్ల క్రితం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. అందులో భాగంగా శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో తహశీల్దారు కుమార్ బాధితురాలికి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో విఆర్ఒ వసంతరావు,మాజీ సర్పంచి బోయపాటి సాంబశివరావు, విఆర్ఎ అశోక్ పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-కొండపి: కొండపి మండలంలోని పెట్లూరు సబ్‌స్టేషన్ పరి ధిలోని గ్రామాలలో శనివారం విద్యుత్ సరఫరాకు అం తరాయం కలుగుతుందని విద్యుత్ సిబ్బంది తెలియ చేశారు. సబ్‌స్టేషన్ మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ నిలిపి వేస్తున్నట్లు సిబ్బంది తెలిపారు. పెట్లూరు సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని సిబ్బంది కోరారు.

పశుగ్రాసం సాగుకు 100 శాతం సబ్సిడీ

పశుసంవర్ధకశాఖ జేడీఏ బేబిరాణి

గోకులం షెడ్డును పరిశీలిస్తున్న జేడీఏ బేబిరాణి

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

ప్రభుత్వం 100 శాతం రాయితీపై రైతులకు పశుగ్రాసం అందజేస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ జేడీఏ బేబిరాణి అన్నారు. శుక్రవారం మండలంలోని కనపర్తి గ్రామంలో రైతులతో సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పూర్తి సబ్సిడీతో అందచేసే ఈ పథకం పాడిరైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రతి రైతు 10 సెంట్లు నుంచి 50 సెంట్లు వరకు సాగు చేసుకోవచ్చన్నారు. ఇందుకు సంబంధించి జాబ్‌కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్ కలిగి ఉండి బోరు లేదా నీటివసతి ఉండాలన్నారు. 50 సెంట్లు సాగు చేసేవారికి రూ.32,992, 40 సెంట్లకు రూ.26,394, 30 సెంట్లకు రూ.19,795, 20 సెంట్లకు రూ.13,197, 10 సెంట్లకు రూ.6,599 సబ్సిడీగా ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం పశుగణన గోకుళం షెడ్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అమ్మనబ్రోలు పశువైద్యశాల వైద్యాధికారి వెంకట సురేఖ, రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

అన్నదాతకు అండగా ప్రభుత్వం

రైతు పరామర్శల పేరుతో వైసీపీ నేతల విష ప్రచారం

మాజీ మంత్రి వ్యాఖ్యలపై మండిపడ్డ జన సైనికుడు మహేష్

మాట్లాడుతున్న జనసేన నాయకుడు మహేష్

ప్రజాశక్తి - రేపల్లె

కూటమి ప్రభుత్వం అన్నదాతకు అండగా నిలుస్తుందని జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు రాసంశెట్టి మహేష్ తెలిపారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి ప్రాంతాలలో పర్యటించిన వైసిపి మాజీ మంత్రి మేరుగ నాగార్జున కూటమి ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. అసత్యాలు, అబద్ధాలను పునాదులుగా చేసుకొని వైసీపీ నాయకులు గత ఐదు సంవత్సరాలు వ్యవస్థలను భ్రష్టు పట్టించి ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మూట కటకుని అధికారం కోల్పోయినా.. వారి తీరు మారకపోవడం విచాంకరం అన్నారు. అధికారంలో ఉన్నంతకాలం కన్ను మిన్ను కానకుండా ఇష్టాను సారంగా వ్యవహరించిన అప్పటి వైసిపి పాలకులకు, కూటమి ప్రభుత్వంపై విషం చిమ్మేందుకు రైతు పరామర్శల పేరుతో పంట పొలాలను పరామర్శించడం సిగ్గుచేటు అన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 నెలలకు ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా అమ్మఒడి ఇచ్చారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోక వచ్చి ఆరు నెలలకే ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుదని కొనియాడారు. వైసీపీ ప్రభుత్వంలో రైతు భరోసా పేరుతో రూ.13500 ఇవ్వగా కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పేరుతో జనవరి నెల నుండి రైతు ఖాతాలలో రూ.20 వేల రూపాయలు వేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన వెంటనే 24 గంటలు గడవక ముందే వారి అకౌంట్లో డబ్బులు పడుతున్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. వైసిపి పాలనలో దాన్యం అమ్మిన తర్వాత ఎప్పుడు డబ్బులు పడతాయో కూడా తెలియని విపత్కర పరిస్థితులు రైతులు ఎదుర్కొన్నా విషయాన్ని మాజీ మంత్రి మెరుగు నాగార్జున గుర్తించుకోవాలని తెలిపారు. ప్రజా క్షేమం కోసం కూటమి ప్రభుత్వం ప్రజల కష్టసుఖాలను తెలుసుకుంటూ అడుగడుగునా ప్రజలకు అండగా ఉంటూ ముందుకు సాగుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక విలువలు వైసీపీ నేతలకు లేవన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తహశీల్దార్ సుజన్ కుమార్

నీటి సంఘాల ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

ప్రజాశక్తి-మద్దిపాడు

నీటి సంఘాల ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ సుజన్ కుమార్ అన్నారు. మండల కేంద్రమైన మద్దిపాడులోని తహశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల అధికారులతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి వివాదాలు లేకుండా సజావుగా ఎన్నికలు జరిగేలా చూడాలని సూచించారు. లింగంగుంటలో 1250, నేలటూరులో 1300, దొడ్డవరంలో 1069, దేనువకొండలో 1246 ఓట్లు ఉన్నాయని తహశీల్దార్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఎన్నికల అధికారులు ఎంపీడీవో జ్యోతి, వ్యవసాయ అధికారి రమేష్ బాబు, ఎస్ఐ శివరామయ్య, డీటీ అజయ్ రెడ్డి ఉన్నారు.

రహదారిపై గుంతలకు మరమ్మతులు

ప్రజాశక్తి- ఇంకొల్లు

ఇంకొల్లు నుంచి పావులూరు మీదుగా నాగండ్ల వెళ్లే రహదారి గుంతలతో అధ్వానంగా తయారైంది. ఈ రహదారిపై నిత్యం టిప్పర్లతో గ్రావెలు, మట్టి తరలిస్తున్నారు.అధిక లోడ్ కారణంగా రహదారి గుంతల మయంగా మారింది. దీంతో ఈ రహదారిపై రాకపోకలు సాగించేందుకు ప్రజలు తీవ్రఇబ్బందులు పడు తున్నారు. ప్రజల ఇక్కట్ల నేపథ్యంలో నాగండ్ల రోటరీ గంగ ఆధ్వర్యంలో రూ.50 వేల రూపాయలలో రహదారిపై గుంతలకు మరమ్మతులు చేపడుతున్నట్లు ఇంకొల్లు మాజీ జెడ్‌పిటిసి, నాగండ్ల రోటరీ గంగ అధ్యక్షుడు వీరగంధం ఆంజనేయులు తెలిపారు.

15న 'ఆస్టర్ రమేష్'లో వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఒంగోలు

ఒంగోలు సౌత్ బైపాస్ రోడ్డు జంక్షన్ వద్ద ఉన్న ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ ప్రాంగణంలో ఈ నెల 15న ఉచిత సూపర్‌స్పెషాలిటీ మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు యూనిట్ హెడ్ డాక్టర్ నల్లూరి నితిన్ తెలిపారు. ఈ శిబిరం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉంటుందన్నారు. గుండె, మెదడు, నరాలు, పక్షవాతం, షుగర్, థైరాయిడ్, రక్తపోటు వంటి వ్యాధులకు నిష్ణాతులైన సూపర్ స్పెషాలిటీ వైద్య నిపుణులు వైద్య సేవలు అందిస్తారని పేర్కొన్నారు. అగ్రశ్రేణి వైద్యనిపుణులైన డాక్టర్ పోతినేని రమేష్‌బాబు, డాక్టర్ సెంథిల్ కుమార్, డాక్టర్ రాజా రమేష్, డాక్టర్ కృష్ణమోహన్, డాక్టర్ సందీప్, డాక్టర్ జయరాం పాయ్, మేజర్ జనరల్ రిటైర్డ్ డాక్టర్ కుమారవేలు, డాక్టర్ పెంచల సుధీర్, డాక్టర్ కొల్లా భారతి మొదలైన వైద్యులు పాల్గొనే ఈ శిబిరంలో బీపీ, బి.ఎం.ఐ, షుగర్, ఈసీజీ, గుండె స్కానింగ్, ఊపిరితిత్తుల సామర్థ్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొనదలచినవారు ముందస్తుగా అపాయింట్‌మెంట్ తీసుకోవాలన్నారు. తమ పాత మరియు ఇటీవల చేయించుకున్న వైద్య పరీక్షల రిపోర్టులను, యాంజియోగ్రామ్ సీడీలను వెంట తెచ్చుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 08592 286777 నెంబర్‌లో సంప్రదించవచ్చని తెలియజేశారు.

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు

పేస్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి-టంగుటూరు

స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. శుక్రవారం చెన్నైకు చెందిన కేవైబీ కంపెనీ ప్రతినిధులు ఈసీఈ, ఈఈఈ, మెకానిక్ ఇంజనీరింగ్ విద్యార్థులను ఇంటర్వ్యూ చేశారు. 350 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సాఫ్ట్‌వేర్ కంపెనీస్‌తో పాటు కోరు కంపెనీస్‌లో కూడా ప్లేస్మెంట్స్ కల్పించడం జరుగుతుందని తెలిపారు. అలాగే సెలెక్ట్ అయిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి, డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ రూప అక్కేష్ డీన్ అకాడమిక్స్ సివి సుబ్బారావు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు సెలెక్ట్ అయిన విద్యార్థులను అభినందించారు.

18న మైనారిటీ హక్కులపై అవగాహన

ప్రజాశక్తి -ఒంగోలు సబర్బన్

ప్రపంచ మైనారిటీ హక్కుల దినోత్సవం సందర్భంగా ఈ నెల 18వ తేదీన ప్రకాశం జిల్లా ముస్లిం ప్రజాసంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో "మైనారిటీల హక్కులు-ప్రభుత్వాల వైఖ" అనే అంశంపై స్థానిక ఇస్లాంపేట ముస్లిం కమ్యూనిటీ హాల్‌లో సదస్సు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సదస్సుకు ప్రధాన వక్తగా ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు హాజరవుతున్నరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ముస్లిం సంఘాల నాయకులు శుక్రవారం ఇస్లాంపేట కమ్యూనిటీ హాల్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముస్లిం సంఘాల నాయకులు మాట్లాడుతూ దేశంలో ముస్లిం మైనారిటీ సమూహాల మీద, మణిపూర్ ఆదివాసుల మీద జరుగుతున్న దాడులు, మతోన్మాదులు భౌతిక దాడులకు తెగబడుతున్నా, మాన ప్రాణాలు హరించి వేస్తున్నా కేంద్రంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం మౌనం వహించడం బాధకరమని తెలిపారు. ఇస్లాంపేట ముస్లిం కమ్యూనిటీ హాల్‌లో జరిగే సదస్సుకు లౌకిక ప్రజాస్వామిక వాదులందూ హాజరు కావలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ముస్లిం నాయకులు సయ్యద్ సర్దార్, ముస్లిం సామాజిక కార్యకర్త పఠాన్ కరిముల్లా ఖాన్, ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఇస్మాయిల్, మహమ్మద్ ఆశిక్, ముస్లిం సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ మహమ్మద్ రఫి, అవాజ్ జిల్లా నాయకులు సయ్యద్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

నయా దోపిడీ..!

- బండి ఒకరిది.. భత్యం మరొకరికి
- దోపిడీకి గురవుతున్న చిరు వ్యాపారులు
- ప్రత్యేక విక్రయ కేంద్రాలు లేక అవస్థలు

యర్రగొండపాలెం రోడ్డు పక్కన తోపుడు బండ్లు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలో చిరు వ్యాపారులు దోపిడీకి గురవుతున్నారు. పంచాయతీకి సంబంధించిన రహదారి పక్కన బండ్లు, చిన్న చిన్న బంకులు ఏర్పాటు చేసుకొని చిరు వ్యాపారాలు చేసుకుంటూ బ్రతుకుతున్న బడుగు జీవులను బడాబాబులు నిలువునా దోచేస్తున్నారు. రహదారి పక్కనే ఉన్న భవన యజమానులు తమ ఇళ్లముందు రోడ్డుపై వ్యాపారం చేయాలంటే అద్దెలు చెల్లించాల్సిందేనని జులుం ప్రదర్శిస్తున్నారు. వాస్తవానికి ఇళ్ల యజమానులకి ఆ స్థలాలపై ఎటువంటి హక్కూ లేదు. పంచాయతీకి చెందిన స్థలాల్లో వ్యాపారం చేసుకోవడానికి కూడా అద్దెలు చెల్లించాల్సి వస్తోంది. పట్టించుకోవాల్సిన పంచాయతీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.

యర్రగొండపాలెంలోని ప్రధాన రహదారికి (ఎన్‌హెచ్ 565) ఇరువైపులా ఖాళీ స్థలం ఉంది. రోడ్డు పొడవునా ఉన్న ఈ స్థలంలో తోపుడు బండ్లు ఏర్పాటు చేసుకొని పండ్లు, ఇతర చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటున్నారు. ఇలా దాదాపు 250 మంది దాకా ఉన్నారు. ఇరువైపులా ప్రధాన డ్రైనేజీ వరకు ఉన్న స్థలమంతా ప్రభుత్వానిదే. డ్రైనేజీని ఆనుకుని ఉన్న భవనాల యజమానులకు ఇసుమంతైనా సంబంధం లేదు. కానీ ఈ ఖాళీ ప్రదేశంలో బండ్లు ఏర్పాటు చేసుకునేవారు భవన యజమానులకు రోజువారీ అద్దె చెల్లించాల్సిందే. నా భవనం ఎదుట బండి ఏర్పాటు చేసుకున్నావు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో వారు అడిగిన అద్దె చెల్లించాల్సిందే. లేదంటూ ఊరుకునే ప్రసక్తే లేదంటూ జులుం ప్రదర్శిస్తున్నారు. సొమ్మకరిది.. సోకు ఒకరిది అన్న చందంగా బడుగు జీవుల శ్రమను నిలువు దోపిడి చేస్తున్నారు.

పట్టించుకోని పంచాయతీ అధికారులు..

ప్రభుత్వ స్థలం కాబట్టి చదరపు మీటరు లేదా తోపుడు బండి, బంకు విస్తీర్ణాన్ని బట్టి నిర్ణీత ధర నిర్ణయించి వేలం వేసే అధికారం పంచాయతీలకు ఉంది. ఇలాంటివి పంచాయతీలకు స్వీయ ఆదాయం రావడంతో పాటు చిరు వ్యాపార కుటుంబాలకు సాంత్వన చేకూరినట్లవుతుంది. పట్టణ ప్రాంతాల్లోని పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ఇదే విధానాన్ని అమలు చేస్తున్నారు. రోజుకు ఒక్కో బండికి ఐదు రూపాయలు చొప్పున కనిష్ట రుసుం తీసుకుంటున్నారు. ఇలా యర్రగొండపాలెం పట్టణంలో తోపుడు బండ్లకు వేలం నిర్వహించి, సంఖ్యల వారీగా స్థలం కేటాయింపులు చేస్తే అదనపు ఆదాయం సమకూరుతుంది. కానీ ఆ దిశగా చర్యలు చేపట్టడంలో పాలకులు, అధికారులు విఫలమయ్యారు. ఆదాయ వనరుకు గండి కొడుతున్నారు. రోడ్డు పక్కనున్న భవన యజమానులందరూ బడాబాబులే. వీటివల్ల నెలకు కనీస రూ.ఐదారు వేలు, రద్దీగా ఉన్న కూడళ్లలో రూ. 20 వేలు వరకు అదనపు ఆదాయం వస్తోంది. ఇదంతా ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసుకున్నందుకే. పంచాయతీ వేలం నిర్వహిస్తే ఈ ఆదాయానికి గండిపడుతున్న ఉద్దేశంతో వేలం ప్రక్రియ జరక్కుండా రాజకీయంగా చక్రం తిప్పుతున్నారు. దీంతో పంచాయతీకి ఏటా రూ.లక్షల్లో ఆదాయం కోల్పోతోంది.

స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నాం
- కేశనపల్లి సుబ్బమ్మ, చిరు వ్యాపారి, యర్రగొండపాలెం

కొన్నేళ్ల నుంచి తోపుడు బండిపై జామకాయలు విక్రయించుకుంటూ జీవనం సాగిస్తున్నా. పట్టణం పెరగడంతో స్థలాల్లో భవనాలు, కార్యాలయాలు నిర్మాణాలు జరుగుతున్నాయి. దీంతో తోపుడు బండి పెట్టుకునే స్థలం లేక ఇబ్బంది పడాల్సి వస్తోంది. తోపుడు బండిపై వ్యాపారం చేయకుంటే కుటుంబ పోషణ జరగడం కష్టం.

తోపుడు బండ్లకు స్థలాలు చూపించాలి
- భూమని వెంకటేశం, సిఐటియు మండల కార్యదర్శి

యర్రగొండపాలెం పట్టణంలో రోడ్లపై తోపుడు బండ్ల ద్వారా చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం గడుపుతున్న వారు 250 దాకా ఉన్నారు. వారందరికీ తోపుడు బండ్లు నిలుపుకునేందుకు స్థలం లేకపోవడంతో అనధికారికంగా అధిక అద్దెలు చెల్లిస్తూ వ్యాపారాలు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో రోజంతా సంపాదించింది అద్దెలకే సరిపోతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తోపుడు బండ్ల ద్వారా చిరు వ్యాపారులు చేసుకునే వారందరికీ వాటిని నిలుపుకొని వ్యాపారం చేసుకునేందుకు స్థలం కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఉన్నతాధికారులకు నివేదిస్తాం
- ఈదుల రాజశేఖర్‌రెడ్డి, కార్యదర్శి, యర్రగొండపాలెం

వేలం వేస్తే పంచాయతీకి ఆదాయం వచ్చే మాట వాస్తవమే. దాదాపు 250 బండ్లు ఉన్నట్లు సర్వేలో గుర్తించాం. వీటికి వేలం ప్రక్రియ చేపట్టే విషయమై ఉన్నతాధికారులకు నివేదిస్తాను. రోడ్డు పక్కన స్థలమంతా ప్రభుత్వానిదే. వేలం నిర్వహించి స్థలం కేటాయించే అధికారం పంచాయతీకి ఉంది. దీని ద్వారా ఆదాయం సమకూర్చుకునే అవకాశం ఉంది. త్వరలోనే దీనిపై కార్యచరణ రూపొందించి చట్టపరంగా చర్యలు తీసుకుంటాం.

విద్యుత్ భారాలు పాలకుల వైఫల్యమే

టాక్స్ పేయర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ఆంజనేయులు

ప్రజాశక్తి - చీరాల

రాష్ట్రంలో ప్రజలపై మోపిన విద్యుత్ భారాలు పాలకుల వైఫల్యమేనని టాక్స్ పేయర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ఎం.వి.ఆంజనేయులు అన్నారు. శుక్రవారం చీరాల యుటిఎఫ్ కార్యాలయంలో ప్రోగ్రెసివ్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సెకి సంస్థ రాష్ట్రాలతో విద్యుత్ ఒప్పందం చేసుకొని ఆదాని నుంచి విద్యుత్ కొనుగోలు చేయాలని ఒత్తిడి చేసి మరీ కొనుగోలు చేయించారని ఈ ఒప్పందం మేరకు రాష్ట్ర ప్రజలపైన ఏపీ ప్రభుత్వం రానున్న 25 సంవత్సరాల కాలంలో అమలయ్యే విధంగా లక్ష కోట్ల రూపాయలు భారాన్ని మోపేవిధంగా ఒప్పందం చేసుకున్నారని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థ ద్వారా సోలార్ విద్యుత్తు రూ.1.90 పైసలు ఇస్తుంటే దానిని కాదని అదానీ ఉత్పత్తి చేసే సోలార్ విద్యుత్‌ని రూ.2.50 పైసలకు కొనుగోలు చేసే విధంగా ఒత్తిడి చేసి ఒప్పందం చేశారని తెలిపారు. దీంతో ప్రజల పైన లక్ష కోట్ల రూపాయలు భారం పడనుందని తెలిపారు. దీని కోసం అప్పటి ముఖ్యమంత్రికి రూ.1,750 కోట్లు లంచం ముట్టజెప్పినట్లు అమెరికాలో కేసు నమోదైందని తెలిపారు. మరోవైపున స్మార్ట్ మీటర్లు తెచ్చి ప్రభుత్వంచే ఒప్పందం చేసి వినియోగదారులందరికీ స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని తెలిపారు. ఈ భారాన్ని కూడా పజలపై మోపుతున్నారని తెలిపారు. ఈ ఒప్పందాలన్నీ గతంలో ఉన్న వైసిపి ప్రభుత్వం కాలంలో జరిగినప్పటికీ ఆ ఒప్పందాలు రద్దు చేయాల్సిన ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వం వాటిని మరింత సమర్ధవంతంగా అమలు చేసే విధంగా వ్యవహరిస్తుందన్నారు. కాబట్టి ప్రజలను దోపిడీ చేయడంలో అన్ని ప్రభుత్వాలు ఒకటే అన్నారు. దీంతో ప్రజల తీవ్రమైన దోపిడీకి గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజలకు భారమైన ఒప్పందాలు రద్దుచేసి, విద్యుత్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి జి.సూరిబాబు అధ్యక్షత వహించగా ఏ.శ్రీనివాసరావు, ఎన్.బాబురావు, ఎమ్.వసంతరవు, కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆంజనేయులు

పంచాయతీల అభివృద్ధికి లక్ష్యాలు ఏర్పరుచుకోవాలి

గ్రామీణాభివృద్ధి సంస్థ జాయింట్ డైరెక్టర్ కేశవరెడ్డి

పంచాయతీ, సచివాలయ సిబ్బందికి శిక్షణా తరగతులు

ప్రజాశక్తి-టంగుటూరు

గ్రామ పంచాయతీల సుస్థిర అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ లక్ష్యాలను ఏర్పరచుకోవాలని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఐఆర్డీ) జాయింట్ డైరెక్టర్ కేశవరెడ్డి అధికారులకు, ప్రజాప్రతినిధులకు తెలియజేశారు. పంచాయతీల అభివృద్ధి లక్ష్యాలు, ఆశయాలపై టంగుటూరు ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి రెండు రోజులుగా ప్రత్యేక శిక్షణా తరగతులను అధికారులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం శిక్షణా తరగతులను ఏపీఎస్ఐఆర్డీ జాయింట్ డైరెక్టర్ కేశవరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా శిక్షణా కార్యక్రమంలో పాల్గొని గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం నీటి సరఫరా, మహిళలు, పంచాయతీల అభివృద్ధి, పారిశుధ్యం వంటి 9 రకాల కార్యక్రమాలపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రైనింగ్ మేనేజర్ అమరాబాబు, పీడబ్ల్యూఎస్ ఐఈసీ ఖాజావలి, ఎంపీడీవో దేవసేన కుమారి, అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గ్రామీణాభివృద్ధి సంస్థ జాయింట్ డైరెక్టర్ కేశవరెడ్డి